స్నేహలత గత వారం రోజులుగా మెడికల్ అప్‌డేట్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 89 పేజీలు: 12 వెల: 6.50

భాక్రా మిగులు నీటిని మాకిచ్చేయండి: హర్యానా

వారం రోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు

9లో



సింహాచల దేవస్థానంలో గోడ కూలి పలువురి మృతికి కారణమైన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్న దృశ్యం

# చందనోత్సవంలో అపశ్రుతి

## గోడ కూలడంతో ఏడుగురు భక్తులు మృతి

## ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

## కోనసీమ జిల్లాకు చెందిన ఇద్దరు స్నేహితులు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలంలో జరిగిన చందనోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 300 రూపాయల లైన్లో ఉన్న సమయంలో గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో కూడిన భారీ వర్షం పడింది. దీంతో భక్తులు వర్షంలో తడిచిపోకుండా అవకాశం ఉన్నంతవరకు పరుగులు తీసి తలదాచుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వెనక నుండి 300 రూపాయల దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ టికెట్లు ఉన్నవారు ఆ లైన్ క్యూ లైన్‌లోకి వెళ్లారు భారీ వర్షం కారణంగా ఆ సిమెంట్ గోడ కూలి భక్తులపై పడింది.

దీంతో అప్రమత్తమైన ఆలయ అధికారులు పోలీసులు క్షతగాత్రులకు వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్‌లకు సహాయార్థం ఎన్‌డిఎఫ్‌ఏ సిబ్బంది సహాయం తీసుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహాయ చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను కెజిహెచ్ మార్చురీకి తరలించి, క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రులకు పంపించారు.

**ప్రమాదంలో స్నేహితులు మృతి**

సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు దీంతో విశాఖ కెజిహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు ఎంత మంది ఓదార్చినా ఎవరి తరం కావడం లేదు అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం >>2



# జనగణనతో పాటే కులగణన

## కేంద్ర సూపర్ కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** జనాభా గణనలో భాగంగానే కులగణనను కూడా చేపట్టేందుకు ప్రధానిమోడీ ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనలోనే కులగణను అత్యంత పారదర్శకపద్ధతిలో చేరుస్తామని తేల్చింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ రానున్న జనాభా గణనలో కులగణను చేర్చాలని నిర్ణయించింది. కులగణన చుట్టూనే ఉన్న రాజకీయ చర్చపై కేబినెట్‌లో చర్చజరిగింది. ఇండియా కూటమి ఈ కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తోందని కూడా ప్రస్తావనకు వచ్చింది. కేబినెట్ వివరాలను కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి భాగస్వాములు కులగణను రాజకీయ అస్త్రంగా మాత్రమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సర్వేలు సమాజంలో పలు సందేహాలను లేవనెత్తాయని సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెదిరిపోకుం డాచూసుకోడానికి సర్వేలకు బదులుగా కులగణను జనాభా గణనలో >>2




# కులగణనకు కాంగ్రెస్ మద్దతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఏప్రిల్30:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కీలక ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్దిష్ట కాలపరిమితిని కేంద్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణన చేపట్టాలనే ఆలోచన తమ పార్టీ దార్శనికతే అని, ఒత్తిడి కారణంగానే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సమానత్వాన్ని సాధించే దిశగా వేసే మొదటి అడుగు అని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది >>2

# ఢిల్లీ ఆప్ సర్కార్‌లో రూ. 2 వేల కోట్ల కుంభకోణం

## సిసోడియా, జైన్‌లపై మరోకేసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, మాజీ మంత్రులు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు మరో అవినీతి కేసు చుట్టుకుంది. ఢిల్లీవ్యాప్తంగా ఆప్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పాఠశాలలు, క్లాస్ రూంల నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) ఆరోపించింది. ఆప్ హయాంలో మొత్తంగా 12 వేల స్కూళ్లు, క్లాస్ రూంల నిర్మాణం చేపట్టగా అందులో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని తేల్చింది. దీనిపై నాటి ఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ లపై కేసు నమోదు చేసింది. ఆప్ ప్రభుత్వంలో మనీశ్ సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించడంతో పాటు విద్యాశాఖ బాధ్య >>2


# సింహాచలం మృతుల కుటుంబాలు రూ. 25 లక్షల పరిహారం

## విచారణకు ముగ్గురితో కమిటీ

## మూడు రోజుల్లో నివేదిక

## సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై సిఎం చంద్రబాబు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కెజిహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సింహాచలం ప్రమాదంపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డిబివి స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు. ఘటనకు గల కారణాలు, క్షేత్రస్థాయిలో అందుతున్న సాయం తదితర అంశాలపై అధికారులు ఆయనకు వివరించారు. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని చెప్పారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సిఎం ఆదేశించారు. సింహాచలం ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిజిపి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన



తీరు, బాధితులకు సాయంపై సిఎంకు అధికారులు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుకు చంద్రబాబు ఆదేశించారు. ఇందులో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర రావు ఉన్నారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కమిటీకి ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా >>2

# నటి జిత్వానీ కేసులో ఐపిఎస్‌లకు సిట్ నోటీసులు

**విజయవాడ, ఏప్రిల్30, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబాయి నటి జిత్వాని కేసులో ఐపిఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు సిఐడి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మే 5వ తేదీన జరిగే విచారణకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసుల్లో సిఐడి స్పష్టం చేసింది. ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులును సిఐడి విచారణలో చెప్పిన అంశాలపై ఈ ఇరువురు అధికారులను సిఐడి ప్రశ్నించనుంది. అయితే గతంలో విశాల్ గున్ని ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోని అంశాలు నిజం కాదని పిఎస్ఆర్ ఆంజనేయులు చెప్పినట్లు సమాచారం.


ఇక గతంలో విశాల్ గున్నిని సిఐడి విచారించింది. ఈ సందర్భంగా జత్వానీ కేసులో తనను అప్పటి ఇంటెలిజెన్స్ హెడ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులు పిలిస్తేనే తాను వెళ్లానని తెలిపారు. అందులోభాగంగానే నటి జిత్వానీని ముంబై నుంచి అరెస్ట్ చేసి తీసుకురావాలనే టాస్క్‌ను తనకు ఆయన అప్పగించారని చెప్పారు. మరోవైపు విశాల్ గున్నీతో తాను నిఘాకు సంబంధించి అంశాలు మాత్రమే మాట్లాడి ఉంటానని సిఐడి విచారణలో పిఎస్ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. అలాగే తాను ఈ అంశంపై కాంతి రాణాతో సైతం మాట్లాడలేదని ఈ విచారణలో అధికారుల ఎదుటస్పష్టంచేశారు. ఈకేసులో గతంలో >>2



# మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఈఓఎస్-09 (ఆర్ఐఎస్ఎ శాట్-1బి) ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. 2022లో రీశాట్-1ఎ ప్రయోగించి ఉన్నారు. ఈ >>2

# జాతీయ భద్రతా సలహాబోర్డు పునరుద్ధరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పహల్గామ్ దాడితో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాతున్న వేళ జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం పునరుద్ధరించింది. బోర్డు ఛైర్మన్‌గా రీసెర్చి అనాలిసిస్ వింగ్ మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులో విశ్రాంత మిలిటరీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారు. బోర్డు సభ్యులుగా శిలీ సిన్హా, తిరీ సింగ్, మోంటీ ఖన్నా, మాజీ ఐఎఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి బి. వెంకటేశ్ వర్మలకు చోటు కల్పించింది. మరోవైపు పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సిసిఎస్), రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిపిఎ), ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశాలు జరిగాయి.

పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. భారత పర్యటకులపై పహల్గాంలో ముష్కరులు రెచ్చిపోయిన తర్వాత రెండోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ >>2

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆరుగురు మృతి

## ధ్వంసమైన కారు, ఇల్లు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

**కోవూరు (నెల్లూరు), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** అప్పటిదాకా ఓ ఫంక్షన్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన మెడికో విద్యార్థులు గంట లోపల మృత్యువాత పడిన సంఘటన పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కోవూరు సిఐ వి. సుధాకర్‌రెడ్డి సమాచారం మేరకు నెల్లూరులోని మెడికల్ కళాశాలకుచెందిన >>2

# ప్రధాని మోడీ పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పునర్నిర్మాణ పనుల శంఖుస్థాపకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతికి వస్తున్న నేపథ్యంలో మే 2న ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పర్యటన,బహిరంగ సభ కార్యక్రమం సజావుగా సాగేందుకు,జాతీయ,రాష్ట్ర రహదారులపై ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టాం.వాహనదారులు,ప్రయాణీకులు వీటిని గమనించి సహకరించాలని కోరారు

**వాహనాలు వెళ్ళాల్సిన మార్గాలు**

- చెన్నై నుండి విశాఖకు విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలు,ఇబ్రహీంపట్నం,నందిగామ వైపుకు వెళ్లే భారీ సరకు రవాణా వాహనాలను ప్రకాశం జిల్లా త్రోవగుంట వద్ద నుంచి చీరాల బాపట్ల- రేపల్లె- అవనిగడ్డ- పామర్రు-గుడివాడ-హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపునకు వెళ్ళే వాహనాలూ ఇదే మార్గం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనలను చిలకలూరిపేట నుండి ఎన్‌హెచ్-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన,అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ గుండా మళ్ళిస్తారు.
- చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ నుండి ఉన్నవ, ఏబిపాలెం, వల్లూరు, పాంద్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, >>2

## కల్తీ నెయ్యి కేసు

# 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో అరెస్టయి సిబిఐ సిట్ అధికారుల కస్టడీలో విచారణ ముగిసిన ఇద్దరు నిందితుల బెయిల్ పిటిషన్ న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ కేసులో విచారణ త్వరగా చేపట్టేందుకు నిందితుల నుండి వివరాలు సేకరించడంలో భాగంగా నిందితులకు బెయిల్ పై న్యాయస్థానం కూలంకుషంగా నిర్ణయం తీసుకుంటోంది. బోలేబాబా డెయిరీ జిఎం హరి మోహన్, ఆశిష్ అగర్వాల్ ఇద్దరూ సిట్ కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తిమళ్లీ రిమాండ్‌కు >>2



# షర్మిల గృహ నిర్బంధం

## ఉద్దండరాయునిపాలెం వెళతానని పట్టు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హౌస్ అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఎపిసిసి చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్దండ రాయుని పాలెంలో శంకుస్థాపనచేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించారు.. అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్దండరాయునిపాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మొహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు >>2




# వేసవిలో విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు!

## నేటినుండి ప్రోటోకాల్ విఐపిలకే ఉదయం బ్రేక్ దర్శనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణ రోజుల్లోనే రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటం.. మహాలఘువిధానంలోనే సరాసరి 70వేలమంది భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించడం జరుగుతోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు ఆరంభం కావడంతో ఈ రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. సామాన్యభక్తులు గంటలతరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో, వెలుపలక్యూలైన్లలో వేచివుండకుండా టిటిడి అధికారులు నూతన విధానాలు అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. సామాన్య భక్తులే భగవంతునికి ప్రధానంగా చేరువచేయడానికి వీలైనంత త్వరగా ఆ దేవుని దర్శనం చేయించేలా కార్యాచరణ రూపొందించి >>2

1-5pg2exHMNWJQE.qxd:1-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1





చార్‌థామ్ యాత్రలో భాగంగా బుధవారం ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి ఆలయం తెరుచుకోవడంతో తరలి వచ్చిన భక్తజన సందోహం

# చందనోత్సవంలో అపశృతి

>> వాసి. ప్రస్తుతం సీతమ్మధారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు,పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్స వం కార్యక్రమానికి హాజ రయ్యారు అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఇక మృతుల కుటంబాలు కెజిహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటా మని ఆందోళన చేపట్టారు.

**కోనసీమ జిల్లా వాసులు ఇద్దరు మృతి**

సింహాద్రి అప్పన్న చందనోత్స వంలో భారీ వర్షానికి గోడ కూలిన ఘటనలో ఇద్దరు అంబేద్కర్ నగర్ కోనసీమ వాసులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో అంబాజీపేట కొర్లపాటి వారి పాలెంకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (26), పత్తి దుర్గాస్వామి నాయుడు (33) మృతి చెందారు. అంబాజీపేటలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు పత్తి దుర్గా స్వామి నాయుడు జనసేన నాయకుడు పత్తి దత్తుడు చిన్న కుమారుడుగా గుర్తమచారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

### మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు



మృతిచెందిన ఉమామహేశ్వర రావు, శైలజ (ఫైల్)

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిల్లా ఉమా మహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమా మహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్ లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# రూ. 25 లక్షల పరిహారం

>> అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన గోడ వర్షానికి తడిసి కూలిన అంశంలో నిర్మాణ లోపాలనున్నాయనే విషయంలోను విచారణ జరగాలన్నారు.ఈ విషయాన్ని రాజకీయం చేయడానికి కొందరు చేసే ప్రకటనలకు తగినరీతిలో జవాబు ఇవ్వాలన్నారు.ఆలయానికి సంబంధించి ఇతరంశాలను తెలుసుకో వాలన్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సిఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సిఎం చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధితకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం అన్నారు.

# రాకెట్ ప్రయోగం

>> రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ను భూమిని.. ముఖ్యంగా దేశాల సరిహద్దులను జల్లెడ పట్టే సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఈ ఉపగ్రహ ప్రయోగాలు ఉపయోగపడతాయని నమ్ముతున్నారు. శ్రీహరికోటలో చాలారోజులు తర్వాత రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగం తర్వాతే ఇస్రో, నాసాల సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం ఉంటుంది.

# సిట్ నోటీసులు

>> కాంతిరాణా, విశాల్ గన్నీలను సిఐడి అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆ అధికారులు.. తాజాగా పిఎస్ఆర్ ఆంజనే యులును విచారించారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు చెప్పిన సమాధానాలకు, పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన జవాబులకు ఎక్కడ పొంతన కుదరడం లేదని సిఐడి అధికారులు భావించారు. ఈ నేపథ్యంలో ఈ ఇరువురు అధికారులను మళ్లీ పిలిచి విచారించాలని వారు నిర్ణయించారు. దీంతో వారికి మరోసారి నోటీసులు జారీ చేశారు.

# షర్మిల గృహ నిర్బంధం

>> బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసుల తీరుపై ఎపిసిసి చీఫ్ షర్మిల ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎలాగైన ఉద్దండరాయుని పాలెం వెళ్లి తీరుతానని షర్మిల స్పష్టం చేశారు. ఈ క్రమంలో షర్మిల నివాసం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా షర్మిల మాట్లా డుతూ.. ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం జరిగిందన్నారు. దీనికి చంద్రబాబు, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని అడి గారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు, చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నా యని తెలిపారు. అమరావతి క్యాపిటల్ కమిటి 28న వేస్తే... మీకెందుకు అంత భయం. అక్కడ ఏం దాయాలని చూస్తున్నారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలి. మోడీ అమరావతి పర్యటనపై మా యాక్షన్ ప్లాన్ కోసం పార్టీ ఆఫీస్‌లో మీటింగ్ పెట్టాం. అక్కడకు వెళుతుంటే నన్ను అడ్డుకుంటున్నారు. రేపు మోడీ పర్యటనపై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఉంటుంది. మన ఏపీలో ప్రజా సమస్యలపై మాట్లాడకూడదా. మీటింగ్‌లు పెడితేనే అడ్డుకుని, అరెస్టు చేస్తారా. ఇదేనా మీ కూటమి వైఖరినా పోలీసు వ్యాన్లలో పోలీసులను భారీగా దించారు. నా వల్లే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందా. కమిటి వేస్తేనే అరెస్టు అంటే.. ఆందోళన చేస్తే మమ్మలను చంపేస్తారేమో. పోలీసులు కూడా చట్టబద్ధంగా పనిచేయండి. నా మీద చేయి కూడా వేశారు.. ఇది కరెక్ట్ విధానమా. ప్రజా స్వామ్యంలో పోరాటం చేసే హక్కు మాకు ఉంది. పోలీసులు ఆడవాళ్లను రక్షించడంలో దృష్టి పెట్టండి. నన్ను అడ్డుకుని... బయటకి రావద్దంటారా. ప్రభుత్వం, పోలీసులు మా హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం. అరెస్టులతో మా పోరాటాలను ఆపలేరు, అడ్డుకోలేర్రు అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

>> ద్వితీయ సంవత్సరం మెడికో విద్యార్థులు రెండు కార్లలో బుధవారం తమ సహచర విద్యార్థి అక్క నిశ్చితార్థ కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెంకు వెళ్లారు. తీరా అక్కడ కార్యక్రమాన్ని చూసుకుని తిరుగు ప్రయాణంలో రెండు కార్లు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ముందుకు ప్రయాణిస్తున్న కారులో సంగం మండలం సిద్ధిపురం గ్రామానికి చెందిన జి.జీవన్ చంద్రారెడ్డి(20) కారు డ్రైవింగ్ చేస్తుండగా.. అనంతరం గ్రామానికి చెందిన కె.అభిషేక్ రాజు(20), ధర్మరవంకు చెందిన ఎల్.నరేష్ నాయక్(20), తిరుపతికి చెందిన జి.అభిషీ పురుషోత్తం (20), ప్రకాశం జిల్లాకు చెందిన జి.యగ్నేష్(20), కడపకు చెందిన నవనీత్ శంకర్‌లు ప్రయాణిస్తున్నారు. వెనుక వస్తున్న కారులో మరో 5 మంది మెడికో విద్యార్థులు ఉన్నారు. పోతిరెడ్డిపాలెం గంగవరం కాలువ దగ్గరకు వచ్చే సరికి వీరు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో ఉంది. ఈ నేపథ్యంలో అదుపు తప్పిన ఈ కారు రోడ్డు పక్కనే వ్యాపారం చేసుకుంటున్న వెంకటరమణయ్య షాపును అతివేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో షాపు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్రిజ్ అక్కడ నుంచి దూరంగా పడిపో యింది. ఈ సంఘటనలో షాపులో కూర్చుని ఉన్న వెంకటరమణయ్య (55) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ నేపథ్యంలో వెనుక వస్తున్న కారులో వారు ప్రమాదంలో గాయపడిన ఆరు మందిని తమ కారులో తీసుకుని హుటాహుటిన నెల్లూరుకు బయలుదేరారు. వీరిలో జీవన్ చంద్రారెడ్డి, అభిషేక్ రాజు నెల్లూరులోని ఒక ఆస్పత్రిలో మృతిచెందగా.. నరేష్ నాయక్, అభిషీ, యగ్నేష్‌లు తీవ్రగాయాలపాలై మరో ఆస్పత్రిలో మృతిచెందారు. వీరిలో కడపకు చెందిన నవనీత్‌శంకర్ తీవ్రగాయాల పాలై ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. రమణయ్య మృతదేహం నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంది.

**సంఘటనా స్థలంలో..**

ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్న కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న కారును పక్కకు తరలించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని, అసలు జాతీయ రహదారిలో మితిమీరిన వేగంతో ప్రయాణించడం ఎప్పటికైనా ప్రమాదమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తే కారు అతివేగంగా ప్రయాణిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. కారు ముందు సీట్‌లో ఉన్న ఎయిర్ బ్యాగ్ సైతం ధ్వసం కావడం ఈ వేగానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలంలో ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్స్ వేణు, రమేష్‌లు ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించేలా చర్యలు చేపట్టారు.

# విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు!

>> నేటి నుండి జులై 15వరకు నిరంతరాయంగా అమలుచేయనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ వర్గాలు అమలుచేసేందుకు నిర్ణయించారు. గురువారం ఉదయం నుండి పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను పూర్తిగా రద్దుచేశారు. రానున్న రెండున్నర నెలరోజులు ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పించేలా నిర్ణయించి అమలుచేయనున్నారు. సామాన్యభక్తులకే ఏడుకొండల వెంకన్న దర్శనం చేయించాలనే ఆలోచనతో నూతన విధానం అమలుకు శ్రీకారం చుడుతున్నారు. గతంలో వేసవిసెలవుల్లో కేవలం వారాంతంలో శుక్ర, శని, ఆదివారాల్లో మాత్రమే సిఫార్సు లేఖలు రద్దుచేసేవారు. అయితే అందుకు భిన్నంగా ప్రస్తుత టిటిడి అధికారులు మంచి నిర్ణయంతో ముందుకు కదిలారు.

**నేటినుండి పూర్తిగా సిఫార్సులు రద్దు:**

వేసవిసెలవుల్లో ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి పూర్తిగా రద్దుచేసింది. మేనెల 1వతేదీ నుండి జులై 15వతేదీ వరకు పూర్తిగా సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడమేగాక ఇందుకు సహక రించాలని ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు చివరకు ట్రస్టుబోర్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. టిటిడి అధికారుల వినూత్న నిర్ణయాన్ని బోర్డు కూడా స్వాగతి స్తోంది. ప్రస్తుతం ఉదయం 8గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు పూర్తిగా విఐపి బ్రేక్‌దర్శనాలకే సమయం సరిపోతోంది, దీనివల్ల సామాన్య భక్తులు కంపార్టుమెంట్లలో గంటల తరబడి వేచివుండి ఇబ్బంది పడుతున్నారు. ఆలయంలో పూర్తిగా మహాలఘు విధానం అమలుచేస్తున్నారు. గంటకు 4,500మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నా 70వేలమందికి మించి దర్శనాలు చేయించలేని పరిస్థితి. ఇందుకు విఐపి బ్రేక్ దర్శనాలు, సిఫార్సులు రద్దుతో ఆ సమయం పూర్తిగా సామాన్యభక్తులకే కేటాయించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సామాన్యభక్తులు టైమ్‌స్లాట్ దర్శనాలకు వచ్చే వారు టోకెన్‌పై నిర్దేశించిన సమాయనికి వైకుంఠం క్యూలైన్లోకి ప్రవేశించాలని టిటిడి పేర్కొంది. వేసవిరద్దీతో క్యూలైన్లలో ప్రవేశించే అన్ని దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ముందుగా వచ్చి తిరుమలలో ఇబ్బంది పడవద్దని, సమయానికి వచ్చి క్యూలైన్లో ప్రవేశిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రచారంచేస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు.



గురుగ్రాంలో బుధవారం ఐసిఎస్ఇ పదో తరగతి ఐఎస్‌సి పన్నెండో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కాండంతో విద్యార్థుల కోలాహలం

# రూ. 2 వేల కోట్ల కుంభకోణం

>> తలు కూడా నిర్వర్తించారు. సత్యేందర్ జైన్ ప్రజాపనులశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆప్ హయాంలో మొత్తంగా 12,748 క్లాస్ రూంలు నిర్మించారు. ఈ పనులకు సంబంధించిన కాంట్రాక్టులు దక్కించుకున్న వారిలో ఎక్కువ మంది ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధం ఉన్న వారేనని ఏసీబీ ఆరోపించింది. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయలేదని, దాంతో కాంట్రాక్ట్ వ్యయం ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని పేర్కొంది. ఈ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చిందని, అయితే, ఆ నివేదికను ఆప్ సర్కారు దాదాపు మూడేళ్ల పాటు తొక్కిపెట్టిందని ఆరోపించింది. క్లాస్ రూం నిర్మాణ వ్యయం దాదాపుగా ఐదు రెట్లు పెరగడంపై బీజేపీ నేతల ఫిర్యాదుతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయని సమాచారం. ఢిల్లీ ప్రభుత్వంలో కీలక శాఖలను నిర్వహించిన వీరిద్దరూ గత కొంతకాలంగా పలు ఆరోపణలపై చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సిసోడియా, మనీ లాండరింగ్ ఆరోపణలపై సత్యేందర్ జైన్ లు జైలుకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నేతలు బెయిల్ పై బయట ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వారిపై తాజా ఆరోపణలు, కేసు నమోదు కావడం ఆప్ వర్గాల్లో కలకలం రేపుతోంది.

# కులగణనకు కాంగ్రెస్ మద్దతు

>> విజయవంతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అయితే దీని అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి అవసరమని నొక్కి చెప్పారు.ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా చేపట్టే కులగణనకు తెలంగాణ సర్వే ఒక నమూనా లాంటిదని ఆయన అన్నారు. 'కులగణన అనేది సామాజిక న్యాయం దిశగా ఒక నూతన అభివృద్ధి నమూనా. ఇది మా దార్శనికతే. కేంద్రం దీనిని స్వీకరించడం స్వాగతించదగ్గ పరిణామం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# సలహాబోర్డు పునరుద్ధరణ

>> (సిసిఎస్) సమావేశం జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 23న ఓసారి జరిగింది. జమ్ముకశ్మీర్‌లో విజయంతంగా ఎన్నికలు నిర్వ హించడం, అక్కడ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, స్థిరమైన పురోగతిని ఓర్వలేకే ముష్కరులు పహల్గాంలో రెచ్చిపోయారని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందని, సింధూ జలాల ఒప్పందాల రద్దు సహా పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మంగళవారం కీలక భద్రత సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించారు.

# 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

>> ఆదేశించడంతో నెల్లూరు కోర్టుకు తరలించారు.ఈ కేసులో టిటిడి మార్కెటింగ్ విభాగం ఉద్యోగులు నాగేందర్, శేఖర్‌లను సిట్ విచారణ చేసింది. వారి విచారణలో కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించిన అంశాలు రాబట్టారనేది తెలుస్తోంది. తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ఇప్పటికే ప్రధాన ముద్దాయిలు ఆరుగురుతమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక) సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డా, ఆశిష్‌అగర్వాల్, హరిమోహన్‌లను సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేసి సమాధానాలు రాబట్టారు. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో అడుగడుగునా గత మూడేళ్ళలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారులకు అందిన సమాచారం. తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో మరింత లోతుగా టిటిడి ఉద్యోగు లను విచారణ చేస్తున్న సిట్ అధికారులు కీలక సమాచారం సేకరిస్తున్నారు.

**కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:**

తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ల ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్లీ రెండవవ్యక్తి చేతులుమారడంతో కల్తీనెయ్యి సరఫరాజరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటం, ఇప్పుడు విచారణ 11నెలలు కావస్తుం డటంతో త్వరగా ముగించాలని తెలుస్తోంది. దాదాపు 10మంది టిటిడి ఉద్యోగుల ప్రమేయం ఉందనేది సిట్ తేల్చే పనిలో ఉంది.

తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై ఆధారాలతో ముందుకు కదులుతున్నారు. గత పాలకమండళ్ళ కొనుగోలు కమిటీలో సభ్యులను, అధికారులను కూడా సిబిఐ విచారణ చేసి తదుపరి,వారందరికీ నోటీసులు జారీచేయనున్నారనేది సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
చవితి ఉ.11.28
మృగశిర మ.2.26
వర్జ్యం ఉ.10.18-11.49
దు.ఉ.9.58-10.49, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.7.45-8.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆశ్చర్యకర విషయాలు తెలుసు కుంటారు. వస్తులాభం.

**వృషభం :** విద్యార్థులు కొత్త అవకాశాలు పొందుతారు. స్థిరాస్థి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో మీదే పైచేయిగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**సింహం:** నిరుద్యోగుల యత్నాలు ఫలించవు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వ్యయ ప్రయాసలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో తొందర పాటు వద్దు. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో కొన్ని చిక్కులు ఎదురువుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట పొందుతారు. శ్రమకు ఫలితం కనిపించదు

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కీలక నిర్ణయా లలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం:** ఉద్యోగాలలో వ్యతిరేక పరిస్థితులు ఏర్పడతాయి. యుక్తితో సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనగణనతో పాటే కులగణన

>> చేర్చాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

జనాభాగణనలో ప్రతి వ్యక్తినుంచి డేటాను సేకరి స్తారని, అయితే సర్వేలో జనాభా నమూనా లేదా ఉపవిభాగాలనుంచి మాత్రమే డేటాను సేకరిస్తారని మంత్రి ఆరోపించారు. జనాభా, కులగణన అనేది కేంద్రం పరిధిలోనిది అయినాకూడా కొన్ని రాష్ట్రాలు సర్వేలపేరిటచేసి పారదర్శకత పాటించలేదని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని 246 అధికరణం ప్రకారం జనాభాగణన ఏడవ షెడ్యూలు లోని యూనియన్ జాబితాలో 69వ స్థానంలో ఉందని గుర్తుచేసారు. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించేందుకు సర్వేలునిర్వహించాయని, మరికొన్ని రాష్ట్రాలు సత్ఫలితాలు సాధించాయన్నారు. కొవిడ్19 తర్వాత జనాభా గణన 2021లో వాయిదాపడింది. నాలుగేళ్ల తర్వాత ఆలస్యం తర్వాత ఈ ఏడాది కేంద్రం జాతీయ జనాభాగణను తిరిగి ప్రారంభిస్తోందని ఇప్పటికే 1951నుంచి ప్రతి దశాబ్దంలోనిర్వహిస్తున్న జనాభా గణన గణనీయమైన మార్పులు జరిగినట్లు మంత్రి వివరించారు. ఇతర వెనుకబడిన తరగతుల ఒబిసి జనాభా గురించి స్పష్టమైన అవగాహనకోసం కాంగ్రెస్‌తో సహా రాజకీయ పార్టీలు కుల ఆధారిత జనాభా గణనకోసం వాదిస్తున్నాయి. కులగణనతోపాటే 2025 సీజన్‌లో చెరకు కనీస మద్దతుధరను 4.41శాతంపెంచి క్వింటాలుకు 3.55కి పెంచింది. అలాగే భూగర్భజలాలను పెంపొందించేందుకుగాను పిఎం కెఎస్‌వై కింద పైపులద్వారా పొలాలకు నీటిసరఫరాకోసం 1600 కోట్ల పథకాన్ని కూడా ఆమోదించింది. మూడు రాష్ట్రాల్లో 18,658 కోట్ల విలువైన నాలుగు రైలుప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

>>పెనుమూడి వంతెన,అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.

- గుంటూరు నండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ నుండి తెనాలి, వేమూరు, కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.
- గన్నవరం వైపు నుండి హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలు అగిరిపల్లి, శోభనాపురం, గణపవరం, మైలవరం,జి.కొండూరు,ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు హనుమాన్‌జంక్షన్ నుండి నూజివీడు, మైలవరం, జి.కొండూరు,ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలు కూడ ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది.

**మల్టీ యాక్సిల్ రవాణా వాహనాలు నిలిపివేత**

మల్టీ యాక్సిల్ సరకు రవాణా వాహనాలకు ఈ మళ్లింపు మార్గాలు వర్తించవు. వాటిని నిర్దేశిత ప్రదేశాల్లో నిలిపివేస్తారు. మే 2న రాత్రి 9 గంటల తర్వాతే వాటిని ముందుకు కదలటానికి అనుమతిస్తారు. చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను చిలకలూరిపేట,ఒంగోలు,నెల్లూరు వద్ద జాతీయ రహదారి వద్ద నిలిపివేస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారి వద్ద ఆపేస్తారు.

**రాజధాని సభకు బొట్టుపెట్టి ఆహ్వానం**

అమరావతి పనుల పున:ప్రారంభ సభకు రాజధాని రైతులను ప్రభుత్వ ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. వంశపారంపర్యంగా వచ్చిన భూములను రాష్ట్ర హితం కోసం రాజధాని నిర్మాణానికి త్యాగం చేసిన రైతులను తగిన రీతిలో గౌరవిస్తోంది. గత వైఎస్సార్సీ హయాంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న వీరికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తోంది. ప్రధాని మోడీ పాల్గొనే సభకు కుటుంబ సమేతంగా రావాలంటూ భూములిచ్చిన రైతుల ఇంటికెళ్లి మరీ సిఆర్‌డిఎ సిబ్బంది ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందచేస్తున్నారు. ఈ పత్రికలపై అమరావతి రైతు అని ముద్రించారు. సభలో పాటించాల్సిన సూచనలూ అందులో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు వచ్చి కేటాయించిన స్థానాల్లో కూర్చోవాలని, పత్రికతో పాటు తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డునూ తీసుకురావాలని పేర్కొన్నారు. మంగళవారం రాజధాని గ్రామాల్లో ఈ ఆహ్వాన పత్రికల పంపిణీ చేపట్టారు. పలుచోట్ల బొట్టు పెట్టి మరీ ఆహ్వానిస్తున్నారు. సోమవారం ఉండవల్లి లోని సిఎం నివాసంలో రైతులతో జరిగిన సమావేశంలో కుటుంబంతో సహా రావాలని చంద్రబాబు కోరారు. సభా వేదిక వద్ద కూడ రైతులకే ప్రత్యేకంగా 3 గ్యాలరీలు కేటాయించారు.



## సింహాచలం చందనోత్సవంలో గోడ కూలిన ఘటన బాధాకరం - ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సింహాచలం చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేసిన విపక్షనేత రాహుల్‌గాంధీ సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

## వీలైనంత త్వరగా చేనేత సహకార ఎన్నికలు

### జౌళి మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత సహకార సంఘాల ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా మర్యాపూర్వకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్కో ద్వారా విక్రయాలు పెంచండి. ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌవరంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కస్టమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొందించేలా చూడాలని మంత్రి సవిత ఆదేశించారు.

## సింహాచలం ఘటన దురదృష్టకరం : మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో గోడ కుప్పకూలి యాత్రికులు మృతి చెందడంపై వైకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైఎస్.జగన్ ఈరోజు మధ్యాహ్నం విశాఖ కు వెళ్లి సింహాచలం ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించనున్నారు. చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ క్యూలైన్ పై గోడ కుప్పకూలి ప్రజలు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మరణించినవారి తరపు కుటుంబాలను ఆదుకోవాలని జగన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో చోటు చేసుకున్న అంశాలపై ప్రభుత్వం గోప్యతను పాటించకుండా, వాస్తవాలను వెల్లడించాలన్నారు. ఇటీవల నిర్మించిన గోడ అత్యంత లోపభూయిష్టంగా ఉందన్నారు. చిన్నపాటి వర్షానికే గోడ కూలి పోయిందంటే ఇందులో ఎంత అవినీతి జరిగిందో అధికారుల, ప్రభుత్వం పాత్ర ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయినవారి కుటుంబానికి భారీ నష్ట పరిహారం, ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా, ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలాంటివి నిత్య కృత్యమయ్యాయన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
నేర పరిశోధనా విభాగం
C.No.9312/D2/CID/2025 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 29.04.2025
CID, AP, మంగళగిరి వారు, పారిశుధ్యం, వంట సర్వీస్‌లు, హౌస్‌కీపింగ్ వగైరా వంటి ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌ల కొరకు OEM/అధీకృత భాగస్వాముల నుండి ఇ-ప్లాట్‌ఫారం ద్వారా టెండర్‌లు కోరుతున్నారు. మరియు వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.inపై అది అందుబాటులో ఉంది. టెండర్ ID: 805347. సంప్రదించవలసిన వ్యక్తి ఫోన్: 9440700852.
సం/- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, CID, AP, మంగళగిరి
DIPR.No.16248/CL/Advt/1/1/2022-23, తేది: 30.04.2025



pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com
శాఖ చిరునామా : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010.
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతీ ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| రుణ అకౌంట్ నం(లు) & బ్రాంచ్ | రుణగ్రహీత/సహరుణగ్రహీత /హామీదారు పేరు | డిమాండు నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనతా తేది | తనఖా ఆస్తి/లు వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/ VJWD/ 0319/ 660349 B.O.: విజయవాడ | శ్రీ కాట్రగడ్డ సుధాకర్ S/o. కాట్రగడ్డ రమణారావు, ఫ్లాట్ నం. 303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్ గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. 1) శ్రీమతి టి.లోకేశ్వరి W/o. కాట్రగడ్డ సుధాకర్, ఫ్లాట్ నం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్ గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. (1) M/s. 9669 ప్రొడక్షన్ హౌస్ ప్రై.లిమిటెడ్, కాట్రగడ్డ సుధాకర్‌చే నిర్వహణ భాగస్వామ్య సంస్థ. ఫ్లాట్ నం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్ గార్డెన్స్ పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. అందరూ అందుబాటులో వద్ద: ఇం.నం.136/A ఫ్లాట్ నం. 505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. | 09-జనవరి 2025 | రూ. 38,72,426.79 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ఇరవై ఆరు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) 09-01-2025 నాటికి | 25.04.2025 (భౌతికంగా) | గుంటూరు, సబ్-రిజిస్ట్రీ Do, మునిసిపాలిటీ Do, మంగళగిరి గ్రామం, ఇం.నం. 136/A దగ్గరలో వున్న కామన్ మరియు బాల్కనీ ఏరియా మరియు పార్కింగ్ ఏరియా (120చ.అ) కలుపుకొని, 1,26చ.అ॥ యొక్క ప్లింత్ ఏరియాతో వసంత రెసిడెన్సీ యొక్క నాల్గవ అంతస్తులో నం. 505 ఫ్లాట్ కలిగి దానిలో ఒక ఫ్లాట్‌తో కూడా స్థలం యొక్క 3,630చ.గజాలు (3,035-1చ.మీ) యొక్క మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్య వాటా యొక్క (45-06చ.మీ.) 53-89 చ.గజాలు యొక్క విస్తీర్ణం. సరిహద్దులవే: Dist - స్థలం సరిహద్దులవే: తూర్పు : కోట నాగభూషణం యొక్క ఆస్తి. దక్షిణం : పంట కాల్వ. పడమర : కొండవీటి నాగులు యొక్క ఆస్తి. ఉత్తరం : 60అ॥ వెడల్పు రోడ్. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు : బహిరంగం, దక్షిణం : బహిరంగం, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : బహిరంగం. |

ప్రదేశము : విజయవాడ, తేదీ: 30-04-2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


## బుడమేరు మరమ్మత్తులకు టెండర్ల ప్రక్రియ పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సచివాలయంలో బుడమేరు ఆధునీకరణ పోలవరం ఎడమ కాలువ పనులపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష. హాజరైన ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు, బుడమేరు మూడు గండ్లు మరమ్మత్తుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో , పనులు వెంటనే మొదలు పెట్టి, సీజన్ మొదలయ్యేలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం. బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. బుడమేరు వరద ఎనికేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా డీపీఆర్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులకు ఆదేశం. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు, బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్రం సహకారంతో ముందుకు వెళ్ళేలా ప్రపోజల్స్ తయారు చేసాం.

## నెల్లూరు కారు ప్రమాదంలో ఆరుగురి మృతిపై సిఎం విచారం..

**విజయవాడ ఏప్రిల్ 30,ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద ఇంట్లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఆరుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

## కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా మండవ మురళీకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దలు మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో బుధవారం సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్యఆ ంధ్రప్రదేశ్ " పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్" ఏర్పాటు చేశారు. ఆ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త పల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకు రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మందలపు జగదీష్, టిటిడి అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితినఉన్నారు.

## నిర్లక్ష్యం వహించిన మంత్రులు అధికారులపై చర్యలు తీసుకోవాలి : మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** చందనోత్సవంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఉమామహేష్, శైలజ భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి.. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన భద్రత ఏర్పాట్లు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. గతంలో తిరపతి సంఘటన నేడు సింహాచలం సంఘటన ఇదే కోవలో కనిపిస్తుందని వైయస్ జగన్ చెప్పారు. వారం రోజుల క్రితం గోడ కట్టి మొదలు పెట్టారని రెండు రోజుల క్రితం పూర్తి చేశారని పది అడుగులు ఎత్తు 70 అడుగులు వెడల్పు నిర్మాణం చేసిన ఎక్కడ నిబంధనలు పాటించలేదని ప్రశ్నించారు. కాంక్రీట్ గోడ నిర్మించవలసిన చోట సిమెంట్ ఇటుకులతో నిర్మించి టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనడానికి ఇదొక సంఘటన కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్న బాబు ,మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,శాసనమండలి సభ్యురాలు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ,విజయనగరం జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు

మజ్జీ శ్రీనువాసురావు(చిన్న శ్రీను),ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు ,విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైఎస్సార్సీ

### - రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి



**మద్దిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం కళ్లు మూసుకుపోయి రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలివేసిందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రకాశం జిల్లా మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని పొగాకు వేలం కేంద్రానికి వచ్చి అక్కడ పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మరి ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పొగాకు రైతులే కాకుండా, వరి పండించిన రైతులు, మిర్చి పంట వేసిన రైతులు శనగలు పంట వేసిన రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో వైఫల్యం చెందినందువలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొగాకు రైతులు పడుతున్న కష్టాలను గత సంవత్సరం పొగాకు కొనుగోళ్లు ఏ విధంగా జరిగాయి. ప్రస్తుతం ఏ విధంగా జరుగుతున్నాయి అన్న అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకోవడానికి వెల్లంపల్లి వేలం కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కోస్తా జిల్లాలో వరి పంట వేసిన రైతులు కానీ, పత్తి పంట వేసిన రైతులు గాని మిర్చి రైతులు కానీ పొగాకు పంట వేసిన రైతులు కానీ, కంది పంట వేసిన రైతులు కాని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయా పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈ క్రమంలో ప్రకాశం, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పొగాకు పంట వేసిన రైతులకు అదే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ పార్టీ నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు పంట దిగుబడి 150 మిలియన్ కేజీల పొగాకు పంట పండిందని ఈ రోజుకు ఒక్క మిలియన్ కేజీలు కూడా కంపెనీలు కొనని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ.360 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ.250 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంటకు సుమారుగా రెండున్నర నుండి మూడు లక్షల రూపాయలు వరకు ఖర్చులు అవుతాయని కౌలుకు తీసుకున్న రైతుకైతే మరో యాభైవేల రూపాయలు అదనంగా అవుతాయని అన్నారు.

## సింహాచలం ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచారం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 30: ప్రభాతవార్త** సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు.

## సింహచలం ఘటన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సింహచలంలోని రూ. 300 క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.

మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు..

## సింహాచలం దుర్ఘటన దురదృష్టకరం

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

సింహాచలంలో గోడ కూలడం మూలంగా క్యూ లైన్ లో ఉన్న ఎనిమిది మంది భక్తులు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ఆ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. చందనోత్సవ సమయాన ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించాను.

## సింహాచలం ఘటన దురదృష్టకరం - మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం శ్రీ లక్ష్మీ వరాహ నరసింహ స్వామి ఆలయంలో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు మరణించిన ఘటన దిగ్భ్రాంతికరమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారుఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తోందన్నారు.

పవిత్రమైన చందనోత్సవంలో పాల్గొనడానికి వేలాది మంది భక్తులు ఉత్సాహంగా వస్తున్న వేళ ఇటువంటి ఘటన జరగటం బాధాకరం.

ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేసారు.

## సింహాచలంలో గోడకూలిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన హోంమంత్రి అనిత

**సచివాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** గోడ కూలిన ఘటన జరిగిన వేంటనే హుటాహుటిన రంగంలోకి దిగిన హోంమంత్రి వంగలపూడి అనిత,రాత్రి 3గంటల సమయంలో మృతదేహాలు వెలికి తీసేందుకు స్వయంగా రంగంలోనికి దిగిన మంత్రి అనిత,సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ స్వయంగా పర్యవేక్షణ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ ఆదేశాలతో పర్యవేక్షిస్తున్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-05-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL11008386, 1105074, 1145534, 1183977, 1204490, 1345370, 1364508. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL11197632. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL11148942, 1286394, 1331480, 1359014. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL11253267. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10995340, 1123414, 1251082, 1341877. చిరాల - సంత బజార్; PEJ9SGL11024484, 1055918, 1315230, 1315516. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10958165, 1107541, 1127341, 1157889, 1202555. (13-05-25) గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 1266535. గూడూర్; P5N7SGL10115490, 0801855, 0940907, 1077555. గుంటూర్ - కొత్తపేట; P73FSGL11075820. హిందూపూర్ - ధన లక్ష్మీ రోడ్; PEG4SGL10986772, 1041509, 1133288, 1253220, 1330652, 1360677. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL11226281. కదిరి - ఎన్‌టీఆర్ సర్కల్; PIW8SGL11059932, 1088912, 1086579, 1147519, 1208616, 1200661. కాకినాడ - జగన్నాయకపూర్; PBW1SGL10957188, 1054829, 1311141, 1324215, 1359516. (14-05-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL11042378, 1042214, 1075704, 1076035, 1126604, 1134598, 1151242, 1191296, 1225087. మర్కాపూర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10934972, 0961334, 0974377, 0975582, 0975186, 0974882, 0989122, 1018883, 1174036, 1285465, 1284035, 1323744, 1343303, 1342474, 1366138. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL11021850, 1108937, 1129636. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL11307172. నెల్లూర్ - బీజీఎల్; P468SGL10954933, 1187639. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL11085439, 1202505, 1233711. (15-05-25) నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL11051299, 1086033, 1295394. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10956691, 0996297, 1134771, 1133629, 1137882, 1133900, 1134295, 1229054, 1285565, 1348911. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL11150436, 1247676, 1265460, 1365857, 1365441. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10941205, 0935582, 0937784, 0934165, 0959823, 0974069, 0973682, 1038417, 1125533, 1123568, 1206213, 1233411, 1273757. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10853386, 0852756, 0935605, 0989252, 1099599, 1185280, 1198202, 1227049, 1266573, 1273383, 1291393, 1293434, 1327808, 1341439. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL11085425, 1201291, 1311913. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL11103887, 1190989, 1236014, 1366593. (16-05-25) Srungavarapu - Kota; శృంగవరపు - కోట; PBW6SGL10980102, 0974103, 1027594, 1068275. సూళ్ళూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10939348, 1205310. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL11041175, 1032770, 1091777, 1091408, 1360615, 1361068. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10990861. తేనాలీ - గాంధీ చౌక్; PEK2SGL11284845. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL11062227, 1129123. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10943911, 1039256, 1204878, 1358134. (17-05-25) తిరుపతి - బీజీఎల్; P442SGL11190218, 1209332, 1307919. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL11024377, 1024754. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL11277639. తుని - సినిమా రోడ్; PBW9SGL10961531, 0979681, 1107413, 1320237. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL11165731, 1185473, 1252710, 1291870. విజయవాడ - భవానిపురం; PMB1SGL10782490, 1306679, 1325602, 1346473. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL11171442, 1227509, 1257540, 1257841, 1295723, 1311505. (19-05-25): విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL11290616. విజయవాడ - ఇబ్రహింపట్నం; PMB6SGL10601477, 0776789, 0818874, 0955584, 0992343, 0991884, 0992103, 1094366, 1234268, 1250973. విజయవాడ - మొగల్‌రాజ్‌పురం; PGA8SGL10969938, 0970248, 0988337, 1061977. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL11313213, 1303642. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL11124678, 1301825, 1328942, 1342294. వైజాగ్ - బీజీఎల్; P408SGL10962399, 1171969, 1312753. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL11234110, 1363658. (20-05-25) వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL11037300, 1087515, 1257288, 1275151, 1329568. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10702634, 0979471, 1041887, 1197132, 1272714, 1315616, 1303990. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL11093470, 1117213, 1257198, 1295943. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL11012629, 1012445, 1016966, 1073582, 1292039, 1305544, 1304507, 1362093. వైజాగ్ - మధురవాడ; PI93SGL11086246. వైజాగ్ - ముర్రిపాలెం; PI94SGL10937831, 1246171, 1347971. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10986237, 1075462, 1367692. (21-05-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10937708, 1109391, 1151775. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL10992815, 1021435, 1061911, 1169582, 1273448, 1286995, 1359124. వైజాగ్ - పెందుర్తి; PI92SGL11008201, 1041718, 1071101, 1070434, 1147543, 1276130, 1312346, 1363682, 1363478, 1363870. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10995287, 1007597, 1170806, 1328448, 1328270, 1322063, 1339002. విజియనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL10585025, 0661026, 0971212, 0994622, 0994906, 0989129, 0994244, 1006995, 1076817, 1137196, 1137549, 1361004. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL11227577, 1343794.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

నాయ్యం గెలవడానికి ఒక్క కారణం చాలు.
అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.

-తిరుక్కురళ్

# అష్ట దిగ్బంధం !


దాయాది దేశాల మధ్య యుద్ధం తథ్యమని దాదాపు ఖాయమని తేలిపోయింది. భారత్‌తో తలపడక తప్పదని ముందస్తుగానే పాక్ యుద్ధ వ్యూహాన్ని అమలు చేస్తోంది. సిమ్లా ఒప్పందం రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని మొహరించింది. వాటి కవ్వింపు చర్యలను భారత్ నిలువరిస్తోంది. ఫిరంగులు గర్జిస్తున్నాయి. పాక్ దుష్కృత్యాలకు ఎదురు వ్యూహం చేయడం భారత్‌కు తప్ప లేదు. ఒకవైపు పాక్‌కు భయాందోళనలు ఉన్నా మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌ను రెచ్చగొట్టే ప్రసంగం మానలేదు. పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను దాదాపు అగ్రదేశాలు సైతం ఖండించాయి. చైనా ఒకటే వారి పట్ల మెతక వైఖరి వహిస్తోంది. పహల్గాం దుశ్చర్యకు దీటైన సమాధా నం ఇచ్చేందుకు ప్రధాని మోడీ భేటీలో త్రివిధ దళాలు సర్వ సన్నద్ధులవుతున్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. తాజా వ్యవహారంలోనూ శత్రు దేశం ఉగ్రవాదం జోలికి పోబోమని రాజీకి వచ్చే వరకు భారత్ పట్టు విడచేటట్లులేదు. దేనికైనా సిద్ధమన్న పాక్ అధినేత ష హబాజ్ ఒకపక్క బింకం ప్రదర్శిస్తూనే, మరో పక్క ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీ గుటెరస్ జోక్యం కోరుతున్నారు. ఆయన అంగీకరించారు కూడా. దేశ జనులంతా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న ఈ దశలో ఎవరేం చెప్పినా భారత్ వెనుకడుగు వేసే పరిస్థితి. కేంద్ర హోం సెక్రటరీ పారా మిలటరీ చీఫ్‌తో కూడా సమాయత్తత గురించి భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల ప్రజల భద్రత కోసం బంకర్లు నిర్మించారు. బ్రిటన్ పార్లమెంటు, కొన్ని దేశాల పార్లమెంట్లు, కాశ్మీర్ అసెంబ్లీతోసహా చాలా దేశాలు మొన్నటి ఉగ్రవాద చర్యలను ఖండించాయి. భారత్ తన ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. గగనతల నిషేధం, భారత్‌లో పాక్ పౌరుల ఏరివేత, అట్టారీ వాఘా సరిహద్దుల మూసివేత వంటి చర్యలు చేపట్టింది. ఒకపక్క యుద్ధ వ్యూహం అమలు చేస్తూనే మరోపక్క పాక్‌ను ఆర్థికంగా బలపడనీయకుండా ప్రయత్నాలు చేస్తోంది. పాక్‌కి మంజూరు చేసిన 7 మిలియన్ డాలర్ల ప్యాకేజీని బెయిల్ ఔట్ చేయొద్దని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసింది. సదరు నిధులను పాక్ ఉగ్రవాద విస్తరణ కార్యకలాపాలకే వినియోగిస్తోం దని స్పష్టం చేసింది. ఇంత క్రితం ఉగ్రవాద నివారణ కోసం అమెరికా అందించిన నిధులను పాక్ ఉగ్రవాద కార్యకలాపాలకే వినియోగిస్తోందని తెలిసి ఆ నిధులను ఆపేసిందన్న విషయాన్ని ఏకరువు పెట్టారు. ఇదిలా ఉంటే ఇన్నాళ్లూ అమెరికా పశ్చిమ దేశాల కోసమే తాను ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు, చెత్త పనులు చేస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ బహిరంగంగానే అంగీకరించారు. ఆది నుంచిఉగ్రవాదుల శిక్షణ విషయమై అనేక సార్లు, అనేక సందర్భాల్లో బుకాయించిన పాక్ భారత్ కత్తి ఎత్తి పెట్టేసరికి పాక్ నేతల నోటినుంచి నిజాలు తన్నుకుంటూ వచ్చేసాయి. ఆ నేపథ్యంలోనే నెల రోజుల క్రితం ముజా హిదిన్‌లు కాశ్మీర్‌పై దాడిచేసే అవకాశం ఉందన్న హెచ్చరికలు ఆ దేశ ఆర్మీ పాక్‌చీఫ్ నోట వినవచ్చాయి. ఆ తర్వాత కాశ్మీర్ తమ వశమవుతుందనికూడా ఆ హెచ్చరికల్లో ఉంది. దాదాపు చాలా దేశాలు భారత్‌లో జరిగిన పెహల్గాం దుశ్చర్యను ఖండిస్తుంటే, కొన్నిదేశాలు మాత్రమే అవకాశవాదంతో మాట్లాడుతున్నాయి. నియంత్రణరేఖకు ఆవల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ఏనాడో ఆరోపించింది. కానీ ఎటూస్పందన లేదు. తమ వద్దనున్న 130అణు బాంబులు భారత్ పై ఎక్కుపెట్టామని, ఎటు పక్కనుంచి ఇటు పక్కకు ఏ నిమిషంలో పేలుతాయో చెప్పలేమన్న ధోరణిలో పాక్ మంత్రి హనీఫ్ అబ్బనీ బాహటంగానే హెచ్చరించారు. పరోక్షంగా భారత్ పై కాలు దువ్వుతున్నట్లుగానే కనపడుతోంది. సీమాంతర ఉగ్రవా దాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌ను చూసి క్షమించే పరిస్థితి లేదు. దానికితోడు ఇప్పుడు విపక్షాలతో సహా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు లభించింది. ఉగ్రవాదం పై పోరాటంలో జవాన్లకు పూర్తిస్వేచ్ఛగా వ్యవహరించాలని ప్రధాని ఆదేశించారు. ఉగ్రవాదులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం చెప్పితీరాల్సిందే. ఇది ఇప్పుడు అందరి నోట వినిపిస్తున్న మాట. ఇదే సందర్భంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా మోడీతో సమావేశం అయ్యారు. పాక్‌తో పోరులో ఏమాత్రం తగ్గవలసిన అవసరం లేదని సూచించినట్లు తెలుస్తోంది. ప్రధానితో బిఎస్ఎఫ్, ఎస్ ఎస్బి ,అస్సాం రైఫిల్స్, కీలక దళాలు కూడా ఈ భేటీలో పాల్గొనడం విశేషం. భారత్ నుంచి పాక్‌ను ఎదుర్కొనే తరుణం లాంటి దౌత్యపరమైన చర్చలు జరగలేదు. కాశ్మీర్‌లో 45 పర్యాటక ప్రాంతాలు దాదాపు మూసివేసారు. బుధవారం ఉదయంనుంచీ వరుసగా జరిగిన జాతీయ భద్రతా వ్యవ హారాల కేబినెట్ సమావేశాల్లో భవిష్యత్ కార్యాచరణ మీదనే చర్చ సాగినా పాలనాసంబంధిత వివరాలనే బయటకు విడుదల చేయడం వెనుక సస్పెన్స్ ఉందని అర్థమవుతుంది. జూలైలో జరిగే అమర్‌నాథ్ యాత్రకు ముందే ఉగ్ర చర్యలకు చెక్ పెట్టాలనే యోచన చేస్తున్నట్టు సమాచారం. కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రవాద దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు వెల్లడి చేస్తున్నందున ఆ సందర్భంలోనే యుద్ధవ్యూహాలు అమలు చేసేందుకు భారత్ సైన్యం ముందుకురుకుతోంది. భారత నావికాదళం అయితే తమ ప్రతాపం చూపించేందుకు ఆరాటపడుతోంది.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరం

భారత ప్రభుత్వం పహల్గామ్ దాడికి కారణమైన వారిపై కఠినంగా బదులు తీర్చుకునేందుకుత్రివిధ దళాధిపతులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇచ్చింది. వీరు కార్యాచరణను ఎప్పుడు మొదలు పెడతారో ఇంకా నిర్ణయం తీసుకోవాలి. అటు పాకిస్థాన్ కూడాయుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. చైనా, తుర్కియే దేశాలు ఇప్పటికే పాక్ కు అండగా ఉంటాయని హామీలు ఇచ్చాయి. యుద్ధం అంటే మాటలుకాదు. ప్రాణ నష్టం, ఆస్తినష్టం అపారంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా కుంటుపడతాయి. మిగిలిన స్నేహ బంధం ఉంటే అదికూడాతెగిపోతుంది. అణుయుద్ధ పర్యవసానాలు ఎంత ఘోరంగాఉంటాయో జపాన్‌లోనిహీరోషీమా, నాగసాకిలు ప్రత్యక్ష సాక్షులు. భారత్ మన సైనికులకు యుద్ధానికి సంబంధించి పూర్తి అధికారాలు యిచ్చినా, ఫలితాల బాధ్యత అంతా ప్రభుత్వానిదే. యుద్ధాలలో గెలుపు ఓటమిలను పక్కన పెడితే అయ్యేది మాత్రం సర్వనాశనమే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అబల కాదు సబల

దేశ స్వాతంత్ర్యం కోసం వీరనారీమణులు ప్రాణాలు సైతం పణంగా పెట్టిన సందర్భాలు అనేకం. ఇంటా బయటా పెను సవాళ్లను ఎదుర్కొని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కూడా అమ్మాయిలదే పై చేయిగా ఉంటోంది. మగవారి విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందన్న విషయం జగమెరిగిన సత్యం. ఇక కుటుంబ వ్యవహారాల్లో కూడా ఓర్పు, నేర్పు, సహనం, చాకచాక్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో అబలకాదు, సబల అని నిరూపించుకుంటున్నారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

వేసవిలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్ వంటిసబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేకక్లాసులు అవసరం. విద్యార్థులకు ఆసక్తికలిగిన నైపుణ్యాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### ఆదర్శ నేతలు అవసరం

నిజమే లోక్‌సభ స్పీకర్‌గా విధులు నిర్వర్తించిన సోమ్‌నాథ్ చటర్జీ లాంటి నేతల అవసరం ఉంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సుప్రీంఅధికారాలను వికట్టహాసం చేస్తూ మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవి వ్యవహారం ముదిరి పాకానపడడంతో సుప్రీం తమసంపూర్ణ అధికారాలను ఉపయోగించుకొని బిల్లులు పాస్ అయ్యేట్టు చూసారు. అందులో తప్పేమీ రాజ్యాంగం తమకు కల్పించిన అధికారాలను వాడుకోవడం కూడా ఉప రాష్ట్రపతి మనసులో తప్పు అయితే ఎట్లా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసినప్పుడు కూడా ఇదే రాజకీయ పోకడలకు ఉపరాష్ట్రపతి శ్రీకారంచుట్టారు. అయితే ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటి? ఉపరాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉండాలి తప్ప రాజకీయ పోకడలకు పోకూడదు. ఆదర్శ భావాలు కలిగిన నేతలను ఈ దేశం చూసింది కావున ఇప్పుడు అలాంటి నేతల అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### ఉద్యోగుల విన్నపం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సమ్మర్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుంది. వికలాంగులైనలెక్చరర్స్, టీచర్స్ గురుకులాలలోనూ పాఠశాల కళాశాలలోనూ సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో సమ్మర్ క్యాంపలలో వేసవి సెలవులలో అదనపు విధులు నిర్వహిస్తున్న వికలాంగులైన లెక్చరర్స్ టీచర్స్‌కు అదనపు విధుల కింద పరిక నుంచి అదనపు ఎర్నుడు లీవ్స్‌లలో వీరికి టీఏ, డీఏలు, అదనపు అలవెన్స్‌లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకుదాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకారధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు, పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం, కాలం, శ్రమపూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉపాధి పనుల నిధుల్లో కోత

***లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్య తగ్గుతూ ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధి కూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీ కూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధి కూలీలు ఉద్యమించాలి.***

**బొల్లిముంత సాంబశివరావు**

పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిపథకాన్ని ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు యూపీఏ, ఎన్డీఏ కూటమి పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఆచరణలో మాత్రం పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలనే అమలు చేశాయి, చేస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వంతో ప్రారంభమైన ఈవిధానం, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో తీవ్రమైంది. మోడీ నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం పని దినాలు తగ్గించటం, బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించటం, కూలీలకు వేతన బకాయిలుపెట్టటం, కూలీల హాజరుకు నిబంధనలు వంటి చర్యలతో ఉపాధి పనులనుంచి కూలీలు తప్పుకునేలా చేసిపథకాన్ని నిర్వీర్యం చేయదలచింది. దేశ వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి పథకం జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలు 15కోట్ల, 3లక్షలమంది. యాక్టివ్ కార్డులు కలిగిన వారు 8కోట్ల, 18లక్షలమంది. మొత్తం కూలీలు 25 కోట్ల, 92లక్షలమంది. యాక్టివ్కూలీలు11 కోట్ల, 66 లక్షలు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు కొంతమేర పనులు దొరుకుతున్నాయి. ఈపథకం పనుల్లో 45శాతం మహిళలు ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ కాలంలో పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన పేదలకు ఈపథకమే ఉపాధి పనులు కల్పించింది. పథకం ప్రారంభమైన దగ్గర నుంచి, దాన్ని నీరుకార్చే విధానాలు పాలకులు చేపట్టారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఒకపద్ధతి ప్రకారం పథకాన్ని బలహీనపర్చటానికి అన్నివిధాల ప్రయత్నిస్తున్నది. సమయానికి వేతనాలు జమచేయటం లేదు. చట్టప్రకారం 15 రోజుల్లో వేతనాలు జమచేయకపోతే, రోజువారి లెక్కలప్రకారం పరిహారం ఇవ్వాలి. దీన్ని అమలు జరపటంలేదు. ఆధార్ నంబర్ లాంటి సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని పథకాన్ని నీరుగారుస్తున్నది. జాబ్‌కార్డుకి, బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం చేయటం, పేర్లు, పుట్టిన తేదీల్లోని వివరాలు సరిపోక పోవటం లేదంటూ 6కోట్ల, 70 లక్షల మందిని ఉపాధి పథకానికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం దూరం చేసింది. చాలామందికి తమ పేర్లు జాబితాలో ఎందుకు లేదో కూడా తెలియదు. 71 శాతం మంది కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందించలేకపోయింది. బెంగాల్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉపాధి పనులు నిలిచిపోయాయి. ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలకు నిధుల విడుదలలో కేంద్రం వివక్షచూపుతున్నది. ఎన్డీఏకి వ్యతిరేకమైన తెలంగాణ, తమిళనాడు, బెంగాల్, కేరళ రాష్ట్రాలకు నిధుల విడుదలలో తీవ్రజాప్యం చేస్తున్నది. బెంగాల్ రాష్ట్రానికి గత మూడు సంవత్సరాలుగా ఒక్కరూపాయి విడుదలచేయలేదు. పథకానికి కూడా నిధులు తగ్గిస్తూఉంది. 2021-22బడ్జెట్లో 98 కోట్లు కేటాయించిన కేంద్రం, 2022-23 బడ్జెట్లో 73 వేల కోట్లు, 2023-24లో 61కోట్లు మాత్రమే కేటాయించింది. సాధారణ ఎన్నికల దృష్ట్యా ప్రయోజనం పొందేందుకు 2024-25లో 86వేలకోట్లు కేటాయించింది. నిధులు తగ్గింపు ద్వారా ఉపాధి పథకాన్ని అడ్డుకోవాలనిచూస్తున్నది. గ్రామీణ ఉపాధిహామీ పథకం పనిదినాల్లో కేంద్రప్రభుత్వం భారీగా కోతపెడుతున్నది. 2025-26 ఆర్థికసంవత్సరానికి12 కోట్లపనిదినాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా, 6.5కోట్లపని దినాలు మంజూరు చేసింది. గత ఆర్థికసంవత్సరం 8కోట్ల పనిదినాల కేటాయింపు జరిగింది. దీన్ని గమనిస్తే పనులు పెంచకపోగా తగ్గించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2023-24లో 21.50 కోట్ల పని దినాలు కేటాయించగా, 2024-25లో 8కోట్ల పనిదినాలు మాత్రమే కేంద్రం కేటాయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, 6.5 కోట్లపనిదినాలనే మంజూరు చేసింది. భారీగా రెండు రాష్ట్రాల్లో ఉపాధి పని దినాలు తగ్గిపోయాయి. కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన ఉపాధి పనుల బకాయిలు 26 వేలకోట్లు. దీన్ని రాజ్య సభలో సిపియం సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రగ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇచ్చిన సమాధానంలో చెప్పటం జరిగింది. ఈమొత్తంలో కార్మికుల వేతనాల కింద 15,277 కోట్లు, పాలనాపరమైన ఖర్చులకింద 10,820 కోట్లుగాఉంది.



2025 మార్చి21 నాటికి కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బకాయిల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 2,030.47 కోట్లు, కేరళ 1,055.82 కోట్లు, రాజస్థాన్‌కు 2,129.51 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 3,668.29కోట్లు, మధ్యప్రదేశ్‌కు 1,151.35 కోట్లు, తమిళనాడుకి3,725.11 కోట్లు, మహారాష్ట్రకి 2,825.46కోట్లు, కర్ణాటకకి 609.98 కోట్లు, ఒడిశాకు 586.68 కోట్లు, బీహార్కి 2,849.35 కోట్లు, జార్ఖండ్‌కి 662.88 కోట్లు, తెలంగాణ 577.89 కోట్లు, అస్సాంకి 538.47కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కి 586.82 కోట్లు, పంజాబ్‌కి 243.84కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కి 292.13 కోట్లు, హర్యానాకి 161.34 కోట్లు కేంద్రం ఇవ్వవలసిన బకాయిలున్నాయి. కనీస వేతనచట్టంలో వ్యవసాయ కూలీలకు ఇచ్చేవేతనాలు ఉపాధికూలీలకు ఇవ్వటం లేదు. 2024 25 సంవత్సరంలో కనీస ఉపాధి కూలి 300 రూపాయలు కాగా, 2025-26 సంవత్సరంలో 307 రూపాయలుగా ఉంది. పెరుగుదల 7రూపాయలు మాత్రమే. నేటి నిత్యావసర ధరల దృష్ట్యా ఈవేతనం సరిపోదు. కనీసం 500 రూపాయల వేతనం ఉండాలి. దేశంలోని చాలారాష్ట్రాల్లో నెలలతరబడి కూలీలకు వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్లో 47 లక్షల కుటుంబాలకు చెందిన 75 లక్షల మందికి ఉపాధి పనులే జీవనాధారం. వీరికి 60 రోజులపైగా వేతనాలు అందలేదు. ఇన్నిరోజులు వేతనాలు అందకపోవటంతో కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్యతగ్గుతూ ఉంది. కేంద్రప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధికూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీకూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధికూలీలు ఉద్యమించాలి. •

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడు?

**డాక్టర్ మోటె చిరంజీవి**

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికి వెళ్లి, బాయినీళ్లు తాగే వాళ్లం. తర్వాత నల్లా నీళ్లు తాగడం ఆరంభించాం. తరువాత మినరల్ వాటర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్లా ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలావరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని, వాటిద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకపోయే వాటర్‌పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్‌కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1లీటర్, 2లీటర్స్, 5లీటర్స్, 20లీటర్స్‌గా అందుబాటులో ఉన్నాయి. ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటిశుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటు పడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారు 1000 నుంచి ఈ 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను, పట్టణ స్థాయిలలో ఎక్కువగానుఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు, ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వో ప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అంటున్నారు జనం. ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటిపేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హతకలిగిన వారిని టెక్నీషియన్‌గా నియమించాలి. పీహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పదికంటే తగ్గకుండా చూడడంతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించాలి. శుద్ధి చేసిన నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాములలోపు ఉండాలి. టీడీఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటిశుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు. తాగునీటిలో టీడీఎస్‌లో లెడ్, ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ, నరాల సంబంధిత వ్యాధులు వచ్చేప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రేట్లు పెరగగా, నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. ప్రైవేటు కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే.



75శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్ పరం చేయాలని ఒత్తిడి తీసుకు వచ్చి విజయం సాధించాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారత దేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మన దేశంలో బిస్లరీ పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన ,12 వేలవరకు అనుమతి పొందని వాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనా ఉంది. ఇవేకాక పెప్సీ, కోకోకోల వంటి బహుళ జాతి కంపెనీలు బ్రాండ్లతో నీటి వ్యాపారం చేస్తున్నారు. 2022 సంవత్సరంలో రూ.43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి రూ.50వేల కోట్లకు పైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనాఉంది. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజ సిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వో ప్లాంట్ల పైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగు నీటిని అధికరేట్లకు సరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందుకు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాల ద్వారా విడుదల చేసేటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి, శుద్ధ మైన నీరు ప్రజలకు అందుతుంది. •

# కార్మికుల హక్కుల విజయం మేడే

**వీరబోయిన రామాంజనేయులు యాదవ్**

శ్రామికులు శ్రమ దోపిడీకి చరమగీతం పాడి, కార్మికులు తమ హక్కుల కోసం చేసిన సుదీర్ఘ, నిరంతర పోరాటాల త్యాగాల విజయం ఈ మేడే. శతాబ్దాల తరబడి అణచివేతకు గురైన శ్రామికవర్గం 20 గంటల పని భారం విముక్తి నుండి 8గంటల పనిదినాలు సాధించి తమ హక్కులు సాధించుకున్న విజయాల సందర్భంగా ప్రపంచ కార్మిక లోకం మొత్తం మే 1వ తేదీని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటుంది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపా దేశాల్లో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. దీంతో పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదం యావత్ ప్రపంచం మొత్తం కార్మికులను ఉత్తేజపరిచి పోరాటాన్ని మరింత ముందుకు నడిపించింది. అమెరికా చికాగో నగరం, హేమార్కెట్ స్క్వేర్లో 1886 మే 1న పెద్దఎత్తున కార్మికులు సమ్మె చేపట్టి పని గంటలు 20నుండి 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆగ్రహించిన పెట్టుబడిదారులు, పోలీసులతో కలిసి మే 4న కార్మికులపై కాల్పులు జరపగా కార్మికులు కొందరు ప్రాణాలు వదిలారు. దీనితో ప్రపంచ కార్మికులు మొత్తం ఉద్యమించారు. 1889 పారిస్లో జరిగిన రెండవ అంతర్జాతీయ సమావేశంలో హే మార్కెట్ అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు గుర్తుగా 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా' గుర్తించారు. చికాగోలో హే మార్కెట్ స్క్వేర్లో కార్మికుల స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. భారత దేశంలో 1923 మే 1 మద్రాస్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరిపారు. భారతదేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడానికి అనేక చట్టాలు వచ్చాయి అవి: కనీస వేతన చట్టం (1948), వేతనాల చెల్లింపుల చట్టం (1936), పారిశ్రామిక వివాదాల చట్టం (1947), కార్మిక సంఘాల చట్టం (1926), పారిశ్రామిక ఉపాధి చట్టం (1946), వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం (1976), బాల కార్మిక నిరోధక చట్టం (1996), మెటర్నిటీ బెనిఫిట్ చట్టం (1961), కార్మాగారాల చట్టం (1948), ప్లాంటేషన్ కార్మికుల చట్టం (1951), గనుల చట్టం (1951), బోనస్ చెల్లింపుల చట్టం (1965), అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం (1979), మోటార్ రవాణా కార్మిక చట్టం (1961). భారత రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాలు/ నిర్దేశిక నియమాల్లో కార్మికుల సంక్షేమం గురించి పేర్కొన్నారు. ఆర్టికల్ 39 (డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39 (ఇ) కార్మికులు వారి శారీరక దారుడ్యానికి మించి పని చేయకుండా చూడాలి. ఆర్టికల్ 42 కార్మికులకు పని ప్రదేశాలలో గౌరవ ప్రదమైన వాతావరణాన్ని కల్పించాలి. భారత దేశంలో ముఖ్యంగా 12 ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డాయి. బి.ఎం. ఎస్., ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి, హెచ్.ఎం.ఎస్. సి.ఐ.టి.యు.సి, ఎ.ఐ. యు.టి.యు.ఎ.సి., టి.యు.సి.సి., యస్.ఇ.వి.ఎ., ఎ.ఐ.సి.సి.టి.యు., ఎల్.పి.ఎఫ్., యు.టి.యు.సి., ఎన్.ఎఫ్.ఐటి.యు., వీటితో పాటు రైల్వే కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, పారిశ్రామిక కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పని చేస్తున్నాయి. కార్మికులకు అనారోగ్యం, ప్రసూతి, ఉద్యోగం కారణంగా గాయపడిన సందర్భాలలో కొన్ని కొన్ని ప్రయోజనాలను అందించడానికి రూపొందించబడిన చట్టం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు భారత దేశంలోని కార్మిక చట్టాలను ఏకీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవి కార్మికుల, యాజమాన్యాల మధ్య సంబంధాలను నియంత్రిస్తాయి. ఈకోడ్లు కార్మికులపై వివిధ రకాల ప్రభావం చూపుతాయి. కొన్ని అనుకూలమైనవిగా, మరికొన్ని ప్రతికూలమైనవిగా ప్రభావం చూపుతాయి. 29 పాత కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లనుప్రవేశ పెట్టడం జరిగింది. అవి వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), సామాజిక భద్రత కోడ్(2020), వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020). ఈ కోడ్లు కార్మిక చట్టాలను సరళీకృతం చేయడం ద్వారా వ్యాపారం సులభతరం చేయడమే కాకుండా, కార్మిక హక్కులను కూడా పరిరక్షిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కొన్ని కార్మిక సంఘాలు ఈకోడ్లలోని కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం కార్మికుల కోసంవారి సామాజిక భద్రత, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ద్వారా ప్రవేశ పెట్టింది. అవి ప్రధాన మంత్రి శ్రమ యోగిమాన్ ధన్ యోజన పథకం, నేషనల్ పెన్షన్ స్కీం ఫర్ ట్రేడర్స్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్, ఎంప్లాయిడ్ పెన్షన్స్ స్కీం, అటల్ బీమ్ వ్యక్తి కళ్యాణ్ యోజన, ఈశ్రామ్ పోర్టల్, ఎం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్. కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పన కోసం రికార్డ్‌స్థాయిలో 32,646 కోట్లు కేటాయించబడ్డాయి. వీటిని గిరి కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, పట్టణ కార్మికుల కోసం జీవనోపాధిని మెరుగుపరచడం కోసం ఉపయోగించారు. ఈ మే డే సందర్భంగా కార్మికుల తరపున వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేద్దాం, పోరాడుదాం, వారి త్యాగాలను స్మరించుకుందాం. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందిద్దాం. •



# గుంటూరు వార్త

## ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**గుంటూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని అమరావతి పున:నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారు మే 2 వ తేది అమరావతి రానున్న నేపధ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ,గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాధం , జీయంసీ కమిషనర్ పులి



శ్రీనివాసులు పరిశీలించారు. ప్రధాన వేదిక , పబ్లిక్ , వీవీఐపీ , వీఐపీ గ్యాలరీల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి , రెవెన్యూ , పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు కోరినంత రుణం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** త్వరలోనే కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణాల లక్ష్యాన్ని పెంచనున్నదని, స్వయం ఉపాది రంగాలలో రాణించాలనుకునే మహిళలకు



విరివిగా రుణాలు అందించాలని ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని సుభాని నగర్ ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర బీసి, ఈడబ్ల్యుఎస్ కార్పోరేషన్ల సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషను శిక్షణా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తియుక్తులే మహిళలకు మేలైన అభరణాలని బంగారంపై ఎంతో మక్కువ చూపే స్త్రీలు తమలో దాగిఉన్న పసిడిని మించిన ప్రతిభా పాటవాలకు పదునుపెట్టి నేర్చుకున్న విద్యలో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, అనితాబాయి తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ - 2025కు 3550 మంది హాజరు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో పాలిసెట్ – 2025 పూర్తి ప్రశాంత వాతావరణంలో ముగిశాయని క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. మొత్తం పాలిసెట్‌కు 4074 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. వారిలో 3550 మంది హాజరయ్యారని తెలిపారు. విజయవంతంగా పరీక్షలు జరిపేందుకు అభ్యర్థులతో పాటు మీడియా తగిన సహకారం అందజేసిందని ప్రిన్సిపాల్ రమాదేవి తెలియజేశారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** అమరావతిలో మే 2న జరిగే ప్రధాని మోడీ



బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో గల కన్నా క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ రాజధాని ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అమరావతి పేరు ప్రపంచం అంతా వినిపించేలా మోడీ సభను విజయవంతం చేయాలన్నారు. రాజధాని నార్మాణంతో రాష్టానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయన్నారు. భూముల ధరలు పెరిగి స్ధానికులకు మంచి జరుగుతుందన్నారు. సభ విజయవంతానికి కూటమి పార్టీ నాయకులంతా కృషి చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

## యూపీ పాఠశాలల ఉన్నతీకరణకు ఏప్రిల్ 23నాటి రోల్‌ను పరిగణనలోనికి తీసుకోవాలి

### -ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** అప్పర్ ప్రైమరీ మున్సిపల్ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించిన అంశాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఆయా ఉన్నత పాఠశాలలకు కేటాయించే అంశాల్లో ఏప్రిల్ 23నాటి విద్యార్థుల రోల్‌ను పరిగణనలోనికి తీసుకోవాలని ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2025–26 విద్యాసంవత్సరానికి గాను రేషలైజేషన్ రిస్ట్రక్చర్ ఆఫ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లాలో 8అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ జరగనుంది. నరసరావుపేటలో మూడు పాఠశాలలు,వేంపల్లెలో 2, చిలకలూరిపేటలో1, బాపట్ల1, తెనాలి 1, చొప్పన మొత్తం 8యూపి పాఠశాలలు హైస్కూల్‌గా ఉన్నతీకరణ జరగనున్నాయి. ఈ తరహా నిర్ణయం పట్టణ ప్రాంతాల్లోనిపేద విద్యార్థులకు ఎంతో శుభపరిణామం అని ప్రభుత్వ నిర్ణయాన్ని సోమరౌతు శ్రీనివాసరావు అభినందించారు. ప్రభుత్వం బదిలీల చట్టం 2025ను తీసుకొచ్చింది, ఈ చట్ట ప్రకారం మే నెలలో బదిలీలు,పదోన్నతులు ఉపాధ్యాయులకు నిర్వహించనున్నారు. బదిలీలకు కటాఫ్ డేట్‌గా మే 31నిర్ణయించారు. ఏప్రిల్ నెలలో పరీక్షలుముగిసిన తర్వాత విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ పెద్ద ఎత్తున ప్రభుత్వం నిర్వహించింది. అన్ని సూళ్ళలో కూడా 5వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులను 6వ తరగతిలో కి ప్రమోట్ చేశారు. అలాగే 6నుంచి 7, 7నుంచి 8, 8నుంచి 9 నుంచి 10 తరగతి వరకు ఆయా విద్యార్థులు ప్రమోట్ కాబడ్డారు. కానీ రిస్ట్రక్చర్ ఆఫ్ స్కూల్స్ అంశాల్లో మార్చి 31నాటి రోల్‌ను ప్రభుత్వం తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు .దీనివలన యూపి నుంచి హైస్కూల్ స్థాయికి ఉన్నతీకరణ జరిగిన బాపట్లలో ఒక హైస్కూల్‌కు, తెనాలిలో ఒక హైస్కూల్‌కు ఒక ప్రధానోపాధ్యాయుని పోస్టు,ఒక పీఈటి పోస్టు తగ్గిపోతుంది. దీనితో ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని పోస్టు లేకపోతే పరిస్థితి ఏమిటంటూ ప్రశ్నార్థకంగా మారింది. ఆయాపాఠశాలల అభివృద్ధికి రెండు పోస్టులు చాలా అవసరం,ఆ పోస్టులు లేకపోతే పాఠశాలల అభివృద్ధి కుంటుపడుతుంది. పిల్లలకు శారీరక దారుఢ్యం ఎంత అవసరమో అందరికీ తెలిసిన విషయమే కనుక ప్రధానోపాధ్యాయున్ని పోస్టు వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టు రెండు కూడా కీలకం. కాబట్టి ఏప్రిల్ 23నాటికి ఆరో తరగతిలోకి వెళ్ళిన విద్యార్థుల రోల్‌ను పరిగణనలోనికి తీసుకొని ఆ పోస్టులు కేటాయించాలని సోమరౌతు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ హైస్కూల్లో ప్లస్ టు కోర్సులను కూడా కొనసాగించాలని ఇది పట్టణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో అవసరమని, ప్రభుత్వం గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పన్ను వసూళ్ళలో గుంటూరు ఆల్ టైం రికార్డ్ : కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్.ఏప్రిల్30,ప్రభాతవార్త :** ఆస్తి పన్ను వడ్డీపై 50శాతం రాయితీ, అడ్వాన్స్ ట్యాక్స్ పై 5 శాతం రాయితీతో పన్ను వసూళ్ళలో ఆల్ టైం రికార్డ్ సాధించిన గుంటూరు నగరపాలక సంస్థఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ, అడ్వాన్స్ ట్యాక్స్ పై 5శాతం రాయితీతో పన్ను వసూళ్ళలో గుంటూరు నగర పాలక సంస్థ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్ 30 తేదీ నాటికి రూ.55.57 కోట్లతో రికార్డ్ సాధించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీపై, అడ్వాన్స్ ట్యాక్స్ పై రాయితీలు ప్రకటనను నగరంలో 52,680 మంది, గతేడాది కంటే 25 శాతం మంది అధికంగా సద్వినియోగం అభినందనీ యమ న్నారు. ఏప్రిల్ నెలలో రెవెన్యూ వసూళ్ళలో ఆస్తి పన్ను రూ.52.31 కోట్లు, ఖాళీ స్థల పన్ను రూ.3.26 కోట్లు వసూళ్ళు జరిగిందన్నారు. గతేడాది 45,542 మంది రూ.44.45 కోట్లు పన్ను చెల్లించారన్నారు. గతేడాదికి మించి ఏ ఏడాది రూ.11 కోట్లు అధికంగా పన్ను వసూళ్లు చేసిన అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, అదనపు కమిషనర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

## కులగణన ఆర్థిక సమానత్వానికి దోహదం

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణనలో కులగణన కార్యక్రమం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదం చేస్తుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రగతికి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సంకల్పానికి కులగణన ఒక మార్గదర్శిగా మారుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక గొప్ప మార్పులకు సంకేతకంగా మారుతుందని, సామాజిక అసమానతలను చెరిపివేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో



అభివృద్ధి విప్లవానికి నాంది పలికారని, కులగణనతో ఇది మరింత ముందుకు వెళుతుందని పెమ్మసాని చెప్పారు.

## అమరావతి పునః శంకుస్థాపనకు అందరూ అతిధులే

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్


**గుంటూరుతూర్పు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** అమరావతి పునః శంకుస్థాపన అపూర్వ ఘట్టం రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగని, ఈ కార్యక్రమానికి అందరూ అతిధులేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే



మొహమ్మద్ నసీర్ అన్నారు. రాజధాని పునః శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుగాను గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణంలో గుంటూరు కీలకపాత్ర వహించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి 30 వేల మందిపైగా తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ సదుపాయాలు కల్పించనున్నామని తెలిపారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా మంచి నీరు, మజ్జిగ, ఆహారం వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి వాహనాలు సిద్ధం చేశామని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రముఖంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక సువర్ణ లిఖితమవుతుందని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు.

## ఆస్తి పన్ను ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ : మేయర్

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్30,ప్రభాతవార్త :** 202526 ఆర్ధిక సంవత్సరానికి ఆస్తి పన్నును ఏక మొత్తంలో పన్ను చెల్లింపులు, పాత బకాయిలను చెల్లించి 50శాతం వడ్డీ రాయితీని వినియోగించుకున్న న్యాయవాది పులివర్తి శ్రీనివాస్ ను అభినందించిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, బుధవారం పులివర్తి శ్రీనివాస్ తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించిన 10 అసెస్మెంట్లకు గాను రూ.1,50,000, పాత బకాయిలను చెల్లించి, సదరు రసీదులను మేయర్ కి ఆయన ఛాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఇప్పటికే నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వం అందించిన 5 శాతం రాయితీని వినియోగించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన గత ఆర్థిక సంవత్సరం బకాయిలను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని కూడా ఆయన తిరిగి పొందారన్నారు. ఈ సందర్భంగా నేడు ఆయన చెల్లించిన బకాయిలకు మొత్తం 20 వేల రూపాయలు మేర రాయితీ పొందారన్నారు.



## ఉన్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** విద్యార్థులకు ఉన్నత వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు సాకారమవుతుందని ఐసిసిఆర్ మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అంజురంజన్ విద్యార్థులకు తెలియ





జేశారు. బుధవారం వర్సిటీలో నిర్వహించిన కెరియర్ డెవలప్‌మెంట్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ అనే అవగాహన సదస్సులో ఆమె కీలకోపన్యాసకురాలిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను పెట్టుకొని విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లభాషలోనే విద్యాభ్యాసం చేయాలనే నియమ నిబంధనలను పెట్టుకోవద్దని పేర్కొన్నారు. ఇండియన్ సివిల్ సర్వీస్, ఐఏఎస్, ఐపిఎస్, యుపిఎస్సీ వంటి పోటీ పరీక్షలకు సైతం మాతృభాషలో విద్యా బోధన గావించవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో వర్సిటీ ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఉన్నత విద్యావేత్తల ద్వారా సరైన విధంగా స్ఫూర్తి పొందాలని ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్‌రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులకు వర్సిటీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పద్మావతి ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించారు. సదస్సులో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.ప్రమీలా రాణి, ఇంజనీరింగ్ కళాశాల సహాయ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ చంద్రమౌళి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై బుధవారం శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. మర్రెడ్డి రామకృష్ణారెడ్డి, మృదుల దంపతులచే వేదపండితులు నారాయణ ప్రసాధాచార్య స్వామి, పరుచూరి మాధవస్వామి, పరాశరం కృష్ణకిషోర్ ,ముత్తేవి చిన్మయానంద శ్రీనివాసస్వామి, నల్లూరి సతీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆలంకరించిన వేదికపై ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవ మూర్తులకు కళ్యాణం నిర్వహించారు. ఏవికె సుజాత కళ్యాణోత్సవానికి వ్యాఖ్యతగా వ్యవహరించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు తిన్నలూరు శ్రీహరిబాబు బృందం నిర్వహించిన భక్తి సంగీత విభావరి, తాళంభజన, కోలాటాలు శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు నాట్యాచార్య డాక్టర్ కాజ వేంకట సుబ్రహ్మణ్యం శిష్యబృందం ప్రదర్శిం చిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అధికసంఖ్యలో భక్తులు కళాణోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవం పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

## అమరావతిలో ప్రధానమంత్రి మోదీ పర్యటనను విజయవంతం చేయాలి

**కర్లపాలెం,ఏప్రిల్30,ప్రభాతవార్త:** అమరావతిలో ప్రధానమంత్రి మోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఎండిఓ అద్దూరి



శ్రీనివాసరావు చెప్పారు. ప్రధాని మోడీ సభకు కర్లపాలెం మండలం నుంచి జన సమీకరణ కోసం 17 బస్సులలో నాయకులు ప్రజలు తరలి వెళ్లడం జరుగుతుందని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బస్సులలో కావాల్సిన అన్ని సౌకర్యాలు భోజనం, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ఎల్ ప్యాకెట్స్, ప్రాథమిక చికిత్స కిట్లను ఉంచడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. మోదీ పర్యటన అనంతరం తిరిగి ప్రజలను సురక్షితం తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఏఎన్ఎం లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యడ్లపాడు వద్ద ఫుడ్ ట్రాన్సిట్ సెంటర్‌ను పరిశీలించిన పల్నాడుజిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు

**యడ్లపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం కోసం వస్తున్న ప్రధాని నరేంద్రమోడీ సభకు తరలివెళ్లే ప్రయాణీకులకు 16వ జాతీయ పులిహోర, అరటిపండ్లు, మంచినీటి బాటిల్స్‌తో కూడని ప్యాకెట్లను అందించేందుకు యడ్లపాడు వద్ద జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌లో గుర్తించిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు.




రహదారిపై భోజన వసతికోసం యడ్లపాడులో ఏర్పాటు చేసిన ఫుడ్ ట్రాన్సిట్ సెంటర్‌ను బుధవారం ఎస్పీ కె శ్రీనివాసరావు బుధవారం వివిధ విభాగాల అధికారులతో కలసి పరిశీలించారు. ఈనెల 2వతేదిన రాజధాని వెళ్లే వారికోసం చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాలనుంచి 369 బస్‌లు ఏర్పాటు చేశారు. ఆయా బస్‌లలోని వారికి మార్గమధ్యంలో బహిరంగసభకు వాహనాలలో వెళ్లేవారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పీ కే నాగేశ్వరరావు, డిఆర్‌ఓ మురళి, మార్కెటింగ్ ఎడి సూర్యప్రకాశరావు, సిఐలు సురేష్‌బాబు, బాలసుబ్రహ్మణ్యం, అర్బన్ సిఐ రమేష్, ఎస్‌ఐ శివరామకృష్ణ, యంపిడిఓ హేమలతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫైనాన్స్ ఆఫీసర్‌గా సత్యనారాయణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** వర్సిటీ నూతన ఫైనాన్స్ ఆఫీసర్‌గా సత్యనారాయణ నియమితులయ్యారు. ప్రభుత్వం ఆయన్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం సత్యనారాయణ ను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు



తెలిపారు. అలాగే ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగం ఉద్యోగులు, ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ఇన్‌చార్జ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్యతేజో మూర్తి, పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## సంక్షేమం, అభివృద్ధిని మరిచి అవినీతి చేస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి అధికారపార్టీ అవినీతి మాత్రమే చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలోఆయన మాట్లాడారు. రాజకీయ విమర్శలు జరుగుతూ ఉంటాయన్నారు. అయితే పరిధి దాటి నీ నోరు కత్తిరిస్తా, రోడ్డుమీద తిరగనివ్వం అంటూ అప్రజా స్వామికంగా మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. బుచ్చిపాపన్న పాలెం గ్రామంలో జరిగిన తిరునాళ్ళ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఏడాది కాలం గడుస్తున్నా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఫ్రీ బస్సు, నిరుద్యోగ భృతి వంటి వాటిలో ఏ ఒక్కటి ఇవ్వలేదన్నారు. కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వలేదన్నారు. రూ.4 కోట్ల మంది ప్రజలను మోసం చేసిన వ్యక్తిని ఏమంటని ప్రశ్నించారు. సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే బహిరంగ సభలలో సైకో పాలన అంటూ చేసిన విమర్శలు గుర్తు లేదా అన్నారు. దీనిపై ఆ రోజున కేసులు ఎక్కడా లేవన్నారు. తమకు, కాసు కుటుంబానికి మధ్య విభేదాలు సృష్టించేందుకు పచ్చి అబద్దాలు ఆడటం దుర్మార్గమన్నారు. ఐదేళ్ళ కాలంలో రూ.12 కోట్ల రూపాయలను బుచ్చిపాపన్న పాలెం గ్రామంలో అభివృద్ధి చేశామన్నారు. చేతనైతే శాంక్షన్ అయిన సంతగుడిపాడు వెటర్నరీ కళాశాల, కేంద్రీయ విశ్వవిద్యాలయం, జెఎన్‌టియు కళాశాల రోడ్లు వంటివి ప్రారంభించాలన్నారు. బార్ అండ్ రెస్టారెంట్‌లు, రియల్‌ఎస్టేట్ వెంచర్లు, భవన నిర్మాణాలు, రేషన్ బియ్యం, మున్సిపాల్టీలో ఉద్యోగాల పేరుతో లక్షల రూపాయలు వసూళ్ళు అధికారపార్టీ చేస్తుంది నిజం కాదా అని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.



## సింహాచలం ఘటన అత్యంత బాధాకరం

### -మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్లటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** విశాఖపట్నం లోని సింహాచలం చందనోత్సవంలో ఏడుగురు భక్తులు దుర్మరణం చెందిన ఘటన బాధాకరమని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సింహాచలం ఘటనపై ఆయన స్పందించి మాట్లాడుతూ సింహాచలం ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. యేటా చందనోత్సవానికి సుమారు 3 లక్షలకుపైగా భక్తులు వస్తారని అంచనాలు ఉన్నప్పటికీ అధికారులు భద్రతా చర్యలు చేపట్టకపోవడంలో అర్థం లేదన్నారు. ఒకే కుటుంబంలో నలుగురు వ్యక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. వర్షం, గాలికి గోడలు కూలుతున్నాయంటే నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించారో ఇట్టే అర్థమవుతుందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఆర్థికసాయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అక్షయపాత్ర పథకానికి ఏఎంరెడ్డి విద్యాసంస్థలు రూ.లక్ష విరాళం అందజేత

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి బుధవారం పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకు రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అక్షయపాత్ర పథకానికి రూ.లక్ష విరాళాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు పోషకాహారం ఎంతో ముఖ్యమన్నారు. ఆకలి లేని భారత్ అనే స్వప్నాన్ని నిజం చేసే కార్యక్రమంలో భాగంగా తమ వంతు సహకారం ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఏఎంరెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సి.హెచ్.మల్లికార్జున, భార్గవభూషణ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా పరశురామ జయంతి వేడుకలు

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువు దశావతారాలలో పరశురామావతారం ఆరవదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(ఆడిటర్ ప్రసాద్) అన్నారు. స్థానిక శంకరమఠంలో బుధవారం పరశురామ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్ ప్రసాద్ మాట్లాడుతూ అధికార బల మదాందులైన క్షత్రియులను శిక్షించిన అవతారమే పరశురామావతారమన్నారు. పరశురాముని భార్గవరాముడు, జమదగ్ని అని కూడా అంటారన్నారు. పరశురాముడిని విష్ణుమూర్తి ఆరవ అవతారంగా భావించి ప్రజలందరూ భక్తిప్రపత్తులతో కొలుస్తారన్నారు. ఆయన వైశాఖ మాసంలో శుక్లపక్ష తదియనాడు జన్మించినందున, ఆ రోజును పరశురామ జయంతిగా జరుపుకొంటున్నట్లు పురాణాలు చెప్తున్నాయన్నారు. పరశురాముడు 21సార్లు భూమిని చుట్టి రాక్షస రాజుల నుండి రక్షించాడని చెప్పారు. కేరళను పరశురామ భూమిగా పురాణాలు అభివర్ణించాయన్నారు. ఆ రాష్ట్రంలో పరశురాముడు నిరి ్మంచినవిగా ప్రసిద్ధమైన ఆలయాలు అనేకం ఉన్నప్పటికీ పరశురాముడి ఆలయం మాత్రం ఒక్కటే ఉందన్నారు. పరశురామున్ని సేవిస్తే అన్ని సుఖాలు, శుభాలు కలుగుతాయన్నారు. తొలుత పరశురామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశిరాజు బాలగంగాధరతిలక్, కోన నరసింహారావు, అర్చకస్వామి మణి ప్రసాద్, పులిజాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## జూలై 5న జాతీయ లోక్ అదాలత్

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఏపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు మే పదోతేదిన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను జూలై 5వ తేదీ మొదటి శనివారం నిర్వహించనున్నట్లు, ఈ మార్పుచేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, పొన్నూరు మండలన్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ ఏకా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని పొన్నూరు పరిధిలోని కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు గమనించాలని, సహకరించాలని ఆయన కోరారు. రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## అమరావతి సభను జయప్రదం చేయండి : జనసేన

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** అమరావతి సభను జయప్రదం చేయాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జిలానీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు జి.వి.ఎస్. ప్రసాద్, అచ్చుల సాంబశివరావు, షేక్.అద్రూఫ్, బెల్లంకొండ ఈశ్వర్, దుర్గాకుమారి పాల్గొన్నారు. సయ్యద్ జిలానీ మాట్లాడుతూ ప్రధాని మోడీ సభకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలిరావాలన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి సహాయం చేసేందుకు వస్తున్న ప్రధానికి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నట్లు సయ్యద్ జిలానీ తెలిపారు.



## రైఫిల్ షూటింగ్‌లో రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరానికి ఎన్‌ఈసి విద్యార్థులు

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రైఫిల్ షూటింగ్‌లో రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరానికి ఎన్‌ఈసి విద్యార్థులు ఎంపికయ్యారు. వివరాలను కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు తెలియజేశారు. రిజర్వు కేటగిరిలో రాష్ట్రస్థాయి ఎన్‌సిసి క్యాడెట్‌కు ప్రతి ఏడాది నిర్వహించే శిక్షణకు ఎంపికయ్యారు. వివరాలను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు విద్యార్థుల అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. కళాశాలకు చెందిన గీతసాయి శ్రీవల్లి, లిఖిత, విజయ్‌కుమార్, కిషోర్, యోగేష్ తదితరులు ఎంపికైన వారిలో ఉన్నారని తెలిపారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా కళాశాల నుండి ఐడిఎస్‌ఎస్‌సి ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్‌కు తమ విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ చదువుతో పాటు ఎన్‌సిసి వంటి వాటిల్లో తమ విద్యార్థులు మంచి ప్రతిభ చూపుతున్నారని తెలియజేశారు. ఎన్‌సిసి అధికారి రాజేష్‌బాబు పాల్గొన్నారు.





## కత్తితో బెదిరించిన కేసులో నిందితుని అరెస్టు

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వమని కత్తితో బెదిరించిన మల్లెల భానుప్రకాష్‌ను టూటౌన్ ఎస్.ఐ. లేఖ ప్రియాంక బుధవారం అరెస్ట్ చేశారు. క్రిష్టియన్‌పాలెంకు చెందిన దామవరపు నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు భానుప్రకాష్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఫిర్యాదులో వివరాల ప్రకారం 28వతేదీ రాత్రి భోజనం అనంతరం నిద్రపోతున్న తనపైకి కొందరు యువకులు కేకలు వేస్తూ వచ్చారన్నారు. మద్యం సేవించి ఉన్న భానుప్రకాష్‌ను మందలించి పంపడం జరిగిందన్నారు. అయితే భానుప్రకాష్ కత్తి తీసుకొని తన మెడపై పెట్టి డబ్బులు డిమాండ్ చేశారని, రూ.1500లు తీసుకొని వెళ్ళాడన్నారు. నిందితుడిని అన్ని సాక్ష్యాలతో కోర్టులో ప్రవేశపెడతామని ఎస్.ఐ. లేఖ ప్రియాంక తెలియజేశారు.

## ట్రాక్టర్‌పై నుంచి పడి వృద్ధుని మృతి

**గురజాల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మిర్చి కోతలకు వెళ్తూ ట్రాక్టర్‌పై నుంచి పడి వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని దైదలో జరిగింది. గ్రామానికి చెందిన గంగినేని రామయ్య (73) బుధవారం ట్రాక్టర్‌లో మిర్చి కోతలకు వెళ్తుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ టైరు గుంతలోకి దిగడంతో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ వెనుక కూర్చున్న రామయ్య కిందపడడంతో తలకు తీవ్రగాయమైంది. గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ రామయ్య మృతిచెందాడు.



## విశ్రాంత అధికారిని సత్కరించిన ఎస్పీ

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పదవి విరమణ పొందిన ఎస్‌బి రైటర్ జి.వి.ఎన్.ఆర్.ఆంజనేయులును కుటుంబ సమేతంగా జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు బుధవారం కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి ఉద్యోగ నిర్వహణలో ఎన్నో సవాళ్ళను ఆయన ఎదుర్కొన్నారని తెలిపారు. నిబద్ధత, అంకితభావం పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. ఆంజనేయులుకు సకాలంలో రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వారికి ఏ సహాయం కావాలన్నా భవిష్యత్తులోనూ తోడుగా ఉంటామని ఎస్పీ కె.శ్రీనివాసరావు భరోసానిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జె.వి.సంతోష్, వెల్ఫేర్ ఆర్.ఐ. గోపినాథ్, ఏఏవో దుర్గాప్రసాద్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



## వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మినరసింహస్వామి దేవాలయానికి విరాళం

**నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని కోట బజారు పులుపుల వారివీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మి నరసింహస్వామి దేవాలయ రాతి నిర్మాణానికి దాతలు బుధవారం విరాళం అందజేశారు. బండి శ్రీనివాసరావు - హేమలత దంపతులు రూ.లక్షా 1116లను అందజేశారు. అదే విధంగా కొత్త ప్రవీణ్ - లక్ష్మి దంపతులు రూ.25,116లను అందజేశారు. స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.




## ఖనిజ సంపదను విదేశీయులకు దోచి పెట్టేందుకే మావోయిస్టులపై దాడులు : పచ్చల శ్యాంబాబు

**మంగళగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ,:** జార్ఖండ్, చత్తీస్ ఘడ్ అడవుల్లోని ఖనిజ సంపదను విదేశీయులకు దోచి పెట్టేందుకే ప్రధాని మోడీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులపై దాడులు చేయిన న్నారని ప్రముఖ న్యాయవాది పచ్చల శ్యాం బాబు విమర్శించారు. ..మంగళగిరి ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ న్యాయవాది పచ్చల శ్యాంబాబు మాట్లాడుతూశాంతి చర్చలకు వస్తామంటూ మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ వారిని అంతమొందించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ, చత్తీస్.ఘడ్ పరిధి కర్రెగుట్టలు వద్ద ఇటీవల 38 మంది మావోయిస్టులను హతమార్చారని ఆరోపించారు. అన్యాయాన్ని నిలదీసి ప్రశ్నించే వారే మావోయిస్టులు అని అన్నారు. అటువంటివారిని అంతమొందించి, అడ్డు తొలగించుకొని తద్వారా ఖనిజ సంపదను విదేశీయులకు అప్పగించాలని కుట్ర పన్నారని ఆరోపించారు. మావోయిస్టుల ఎజెండాను అమలు చేస్తామని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని, తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వారిని చర్చలకు ఆహ్వానించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మావోయిస్టులను మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు దేశభక్తులుగా కీర్తించారని అన్నారు. అలాగే మావోయిస్టులను దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చర్చలకు ఆహ్వానించారని, వీరంతా మావోయిస్టులను గుర్తించి ఈ విధంగా ప్రాధాన్యతనిస్తే ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులను అంతమొందించాలని కుట్ర చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులు కూడా భారతీయులే అని అన్నారు. విదేశీ ఉగ్ర వాదులను అంతమొందించాలని అంతే కానీ అమాయకులైన ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో సైన్యం చేత అంతమొందించడం సరైన విధానం కాదని విమర్శించారు. మావోయిస్టు లను పిలిచి శాంతియుతంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. దేశం సరిహద్దుల్లో బలగాల సంఖ్యను పెంచాలని అన్నారు. మావోయిస్టుల పై జరుగుతున్న దాడులను ఇకనైనా నిలిపివేయాలని కోరారు. ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వారిపై దాడులు అరికట్టేలా చర్యలు తీసుకొని చర్చలు జరిగేలా చూడాలని కోరారు.



## రాజధాని అమరావతి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి


**మంగళగిరి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** ప్రజా రాజధాని అమరావతి పున:ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టెపోగు ఉదయభాస్కర్ పిలుపునిచ్చారు. శరవేగంగా అమరావతి అభివృది కార్యక్రమాలు రూపొందుకుంటాయని అన్నారు. కార్యక్రమంలో లక్షలాదిగా తరలి రావాలని రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కట్టెపోగు ఉదయ భాస్కర్ కోరారు.



## రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

### -మార్కెట్ యార్డు ఛైర్మన్ జవాద్ కిరణ్

**మంగళగిరి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చినకాకాని, పెదవడ్లమూడి గ్రామాల్లో ఎస్ఎంఎఎం వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు 50శాతం రాయితీతో అందజేయడం జరిగిందని మంగళగిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ అన్నారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ యంత్రీకరణ పథకంలో భాగంగా రూ.7లక్షల సబ్సిడీ వర్తించన పరికరాలను రైతులకు అందజేశారు. వేసవి కాలంలో అపరాల సాగుకు 50శాతం రాయితీలో విత్తనాలు, పచి ్చరొట్ట పైర్ల విత్తనాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిణి శైలజా రాణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా మంగళగిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్ తోట పార్థసారధి హాజరయ్యారు. గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్‌బాబు, అన్నె చంద్రశేఖర్, పట్టా శ్రీనివాసరావు, బోయపాటి రమేష్, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు, వ్యవసాయ విస్తరణాధికారులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:** కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో అక్షయ తృతీయ ఉత్సవ వేడుకలు ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి పంచసూక్తములతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



కార్యక్రమంలో పొట్లూరి సైదారావు, జీ.వీ రమణ, పి.వి సురేష్‌బాబు, బద్దిక నరసింహారావు, మహిళా భక్త బృందం కృష్ణవేణి, రమ, ఉష, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భోజన హాలుకు శంకుస్థాపన

**పెదనందిపాడు ఏప్రిల్ 30(ప్రభాతవార్త) :** పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోపూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తినడానికి భోజనశాల భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన జరిగింది. ఈ భోజనశాల నిర్మాణానికి పూర్వ విద్యార్థులు నూతి బాపయ్య చౌదరి, దాసరి శేషగిరిరావు, దాసరి రమేష్. పి. రజినీకాంత్ లు ముందుకొచ్చారు. బుధవారం ఉదయం పాఠశాలలో నూతి బాపయ్య చౌదరి తల్లి దండ్రులు సుబ్బారావు, సీతదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ్యులు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 100 సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో లక్షల మంది విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు అయ్యారన్నారు. పన్నుల నిరాకరణోద్యమానికి ముందే పాఠశాల నిర్మాణమైందన్నారు. ఆనాటి విద్యార్థుల్లో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి కూడా ఉందన్నారు. విద్యార్థుల భోజనాలు నిర్మాణానికి బాపయ్య చౌదరి మిత్రబృందం ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంవత్సరం క్రితం మాటిచ్చి ఆచరణలో అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అసోసియేషన్ నాయకులు గుంటుపల్లి అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి దుర్గ, పూర్వ విద్యార్థి డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరిముల్లా, రావి శివరామకృష్ణయ్య, ప్రిన్సిపాల్ వీరఘువయ్య, శీలంఅంకారావు, గేరా మోహనరావు ,టి. రాజాబాబు, షేక్ శివ, కాకుమాను నాగేశ్వరావు, దాసరిసుబ్బారావు, కూనిశెట్టి సాయి ప్రసాద్, ఆళ్ల భాస్కరావు, రాజు, నూతి శ్రీను, పాల్గొన్నారు.



## నల్లమడ వాగు ఆధునీకరణకు గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులుకేటాయించాలి : పాశం రామారావు

**పెదనందిపాడు ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** నల్లమడ వాగు ఆధునీకరణ కు, గుంటూరు చానల్ పొడిగింపు కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సి.పి.ఎం.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పెదనందిపాడు లోని నల్లమడ వాగు ని



పార్టీ నాయకులతో కలసి రామారావు పరిశీలించారు. ఎంతో కాలంగా ఆధునికరణ పనులు చేపట్టాలని పెదనందిపాడు ప్రాంత రైతులు కోరుతున్నారన్నారు. నల్లమడ వాగులో తుమ్మ చెట్లు, ముళ్ళ కంప, పిచ్చి చెట్లు పెరిగి నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా ఉందన్నారు. అడవిని తలపిస్తుందన్నారు. వర్షాకాలం లో నీటి ప్రవాహం పెరిగి వాగు కట్టలు తెగిపోయి రైతుల పొలాలపై పడి పంట ముంపుకు గురౌతుందని అన్నారు. దాని వలన రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. పొలాలలో మురుగునీటి సమస్యని కూడా పరిష్కరించాలని కోరారు. వెంటనే నల్లమడ వాగు ఆధునీకరణ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు చానల్ పొడిగింపు లో భాగంగా నిధులు కేటాయించి రైతుల నుండి భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగింపు పూర్తయితే 4 మండలాలకు చెందిన సుమారు 50 వేల యకరాలకు సాగు నీరు, 60 గ్రామాలకు త్రాగునీరు లభిస్తుందని అన్నారు. ఈ ప్రాంతం లో త్రాగునీటి కి, సాగునీటి కి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 60 సంవత్సరాల పైగా ఈ సమస్య మీద పెదనందిపాడు ప్రాంత ప్రజలు ఎన్నో సార్లు నిరాహారదీక్షలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, సదస్సులు నిర్వహించారన్నారు. ముఖ్యమంత్రులను, మంత్రులను, ఉన్నత అధికారులను పలుమార్లు కలసి వినతిపత్రలు అందించి గుంటూరు చానల్ పొడిగింపు అవసరం గురించి విన్నవించుకోవటం జరిగిందన్నారు. పెదనందిపాడుపర్చూరు పర్యటనలో గత, ప్రస్తుత ముఖ్యమంత్రిలు రైతులకు పలుమార్లు హామీలిచ్చారని, అయినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని చెప్పారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను తీర్చేందుకు, తమ హామీలను నెరవేర్చుకునేందుకు వెంటనే గుంటూరు చానల్ పొడిగింపు కు, నల్లమడ వాగు ఆధునీకరణ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల సి.పి.ఎం.పార్టీ కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, ముద్దన వెంకటేశ్వర్లు, పఠాన్ సలీం, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి వేసవి శిక్షణా తరగతులు

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** కూచిపూడి నాట్యంలో తర్ఫీదు పొందడం వల్ల దేహదారుఢ్యము, మానసిక ప్రశాంతత లభిస్తాయని కూచిపూడి నృత్య శిక్షకురాలు ఓంకారేశ్వరి తెలిపారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కళ్యాణ మండపంలో కూచిపూడి నృత్యము వేసవి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీ నుంచి ఉదయం 9గంటల నుంచి11గంటల వరకు శిక్షణా



తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఉత్సాహవంతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెం.7013463637, 9490792868 సంప్రదించవచ్చని కోరారు.

## రోటరీ ఆధ్వర్యంలో మంచినీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయండి

### -డిపో మేనేజర్ అజితకుమారి వినతిపత్రం అందజేత

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపోలో ప్రయాణీకుల సౌకర్యార్థం మంచినీటి ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ డిపో మేనేజర్ అజితకుమారి రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జె.రవిరాకేష్‌దేవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీసి డిపో ప్రాంగణంలో తల్లులు పసిపిల్లలకు పాలు ఇచ్చేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లుగానే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని రోటరీ నిర్వాహకులను కోరారు. అందుకు స్పందించిన రోటరీ అధ్యక్షుడు రవిరాకేష్‌దేవ్ మాట్లాడుతూ మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు యాసం వీరయ్య, నన్నపనేని బాలకృష్ణ, బివి చౌదరి, రాధాకృష్ణ, భానుప్రసాద్, రమేష్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు సరోజిని, లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు దుర్గారాణి తదితరులున్నారు.



# మైనార్టీ సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయటం పట్ల హర్షం

**గుంటూరుతూర్పు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** మైనార్టీ సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వంనిధులు విడుదల చేయటం పట్ల ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా మైనార్టీలకు ఎటువంటి రుణాలు ఇవ్వలేదని, మైనార్టీల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ కి కృతజ్ఞతలు తెలిపారు. సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం 152 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులను విడుదల చేయటం హర్షనీయమని ఆయన అన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు అధికారము ల్లోకి వచ్చిన చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నిరుద్యోగులుగా ఉన్న మైనార్టీ యువకులు రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని రుణాలు విడుదల చేయటం వల్ల కొంతమేరకు మైనార్టీ యువతకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని ఆయన అన్నారు. 50 సబ్సిడీ ఇవ్వటమే కాక లబ్ధిదారుని వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించటం శుభపరిణామమని, దీనివల్ల రుణాలకు దరఖాస్తు చేసుకునే మైనార్టీ యువతకు ఆర్థిక భారం తగ్గిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గతంలో సబ్సిడీ రుణాల విషయంలో లబ్ధిదారుని వాటా ఉండేది దానిని లబ్ధిదారుడు భరించవలసి వచ్చేది ఇప్పుడు ప్రభుత్వమే లబ్ధిదారుని వాటా కూడా భరిస్తుందని ఆయన అన్నారు. మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మైనార్టీలు ఎదుర్కొంటున్న మిగతా సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తున్న నమ్మకం కలిగిందని షేక్ ఖాజావలి అన్నారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య లను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని .కోరారు. చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్న ఉర్దూ అకాడమీ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేసి వారిని రాష్ట్ర ప్రభుత్వాము ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫారుక్ లను కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు షేక్ సిరాజ్, షేక్ షాకీర్, షేక్ యాసిన్ పాల్గొన్నారు

## ఆంజనేయస్వామికి మల్లెపూలతో అర్చన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని 22వ వార్డు నాగన్నకుంటలో వేంచేసియున్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి దేవాలయం 11వ వార్షికోత్సవంగా సందర్భంగా నాల్గవ రోజైన బుధవారం స్వామివారికి మల్లెపూలతో విశేష అలంకరణ చేసినట్లు అర్చకులు వేదాంతం రమణ చార్యులు తెలిపారు. అలాగే సాయంత్రం శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులు పాల్గొన్నట్లు రమణాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.




## అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:** మండలం లోని ఈవూరివారి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో బుధవారం మాజీమంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్‌కు అడ్డుపడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**మంగళగిరి ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాజ్యసభ నామినేషన్ వేయనీకుండా అడ్డుకున్న అధికారులపై మార్షల్స్ పై చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసినట్లు అటల్ జనసభ, బిజెపి సీనియర్ నాయకులు మైలా శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నోటిఫికేషన్ జారీ చేయడంతో నామినేషన్ వేసేందుకు ఈనెల 24న నామినేషన్ పత్రాలు తీసుకున్నానని తెలిపారు.



నామినేషన్ పత్రాలలో స్థానిక ఎమ్మెల్యే సంతకం చేయించుట, మరియు అందజేయుటకు ఈనెల 29 వరకు గడవు విధించడం జరిగిందని చెప్పారు. నామినేషన్ కి చివరి రోజు అయిన 29వ తేదీ నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్ళగా అక్కడ ఉన్న మార్షల్ లు అడ్డుకొని ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నావా అంటూ సమయం పూర్తయ్యే వరకు ప్రక్క ఛాంబర్ లో కూర్చోబెట్టి సమయం అయిపోయాక ఎన్నికల అధికారి ఛాంబర్ లోకి తీసుకువెళ్లారని ఆరోపించారు. దీంతో సదరు ఎన్నికల అధికారి రాజ్యసభ నామినేషన్ కు సమయం పూర్తయిందని చెప్పడంతో తీవ్ర నిరుత్సాహానికి గురై.. ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నామినేషన్ వెయ్యనీయకుండా అడ్డుపడిన వారిపై కేంద్ర ఎన్నికల సంఘం విచారించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు అలాగే.. తనకు నామినేషన్ వేసే అవకాశాన్ని కల్పించవలసిందిగా కేంద్ర ఎన్నికల అధికారిని లేఖ ద్వారా కోరినట్లు ఆయన మీడియాకు వివరించారు.

## ఘనంగా బసవేశ్వర మహరాజ్ జయంతి

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పట్టణంలోని పాటిమీద వేంచేసియున్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో బుధవారం మహాత్మా బసవేశ్వర మహరాజ్ జయంతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి కాశీవిశ్వనాథం, ఉమామహేశ్వరరావు, రామలింగం, మొలకయ్య, భద్రరావు, సాంబయ్య, నాగేశ్వరరావు, మహేంద్ర, నాగు, శీలం విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటరూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:** మండలంలోని ఈవూరి వారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో బుధవారం శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మావతి శ్రీనివాసరావు, నాగబైరు శ్రీనివాసరావు, జాలాది సుబ్బారావు, గడిపూడి దశరథరామయ్య తదితరులు పాల్గొన్నారు.




## డివైడర్‌ను ఢీకొన్న లారీ

**యడ్లపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** బత్తాయి లోడుతో వెళుతున్న లారీ డివైడర్‌ను ఢీకొన్న సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కడపనుంచి కలకత్తాకు లారీ బత్తాయి లోడుతో వెళుతుంది. లారీ యడ్లపాడు వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకుపోయి నిలిచిపోయింది. ఈ ఘటనలో లారీ ముందుబాగం రోడ్డు డివైడర్ రైలింగ్‌కు ఢీ కొట్టింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## డిపిఆర్వోగా మోహన్ రాజు

**బాపట్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త:** సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు.



టీ.మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్సరం జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్ పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచారశాఖకు పూర్తి ఆదనపు భాధ్యతల పై అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రభుత్వనియ మించడం జరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి , సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ సభను జయప్రదం చేయాలి

### -నియోజకవర్గ తెదేపా పరిశీలకురాలు దాసరి ఉషారాణి

**చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పనులు పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి హాజరవుతున్న ప్రధాని నరేంద్రమోడీకి ఘనస్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బహిరంగసభను జయప్రదం చేయా లని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలు దాసరి ఉషారాణి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలియచేశారు. బుధవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, ఇనగంటి జగదీష్, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ, ముల్లా కరిముల్లా, అజారుద్దిన్, గట్టుపల్లి మాణిక్యారావు, షేక్ రియాజ్ తదతరులు పాల్గొన్నారు.



## ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం పోలీసు శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయం

**బాపట్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త:** సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ



టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. పోలీస్ శాఖకు 34 సంవత్సరాల పాటు విశేష సేవలను అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ దాసరి సుబ్రహ్మణ్యంను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏప్రిల్ 30 న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లోని వీసీ హాల్ నందు అడిషనల్ ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. దాసరి సుబ్రహ్మణ్యం 1990 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. 2005లో ఏఆర్ విభాగం నుండి సివిల్ కు కన్వర్షన్ అయ్యారు. సిఐడి, కోస్టల్ సెక్యూరిటీ ఫోర్స్ లతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గాను ప్రభుత్వము నుండి మొత్తం 120 రివార్డులు, సేవ పథకం అందుకున్నాడు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ దాసరి సుబ్రహ్మణ్యం అతడి సతీమణి లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో 34 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ స్థాయిలో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మోలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కార్పోరేషన్ డైరక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కందుల రమణ

**చిలకలూరిపేట,ఏప్రిల్30, ప్రభాతవార్త:** విజయవాడలోని బీసి కార్పోరేషన్ కార్యాలయం నందు బుధవారం మాజీమంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో గౌడ కార్పోరేషన్ డైరక్టర్‌గా నియమితులైన కందుల వెంకట రమణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రమణను పలువురు అభినందించారు.



## వైభవంగా ప్రారంభమైన బగళాముఖి అమ్మవారి తిరుణాళ మహోత్సవము

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి వార్షిక తిరుణాల మహోత్సవములలో తొలిరోజు అఖండ జ్యోతి దీపారాధనతో ప్రారంభం కాబడినవని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహామూర్తి తెలిపారు. తొలిగా వేదమంత్రాలతో శ్రీ అమ్మవారికి తెల్లవారుజామున అభిషేకము జరిపి శ్రీ ఉమా సుందరి మహాదేవిగా విశేషాలంకారములో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించటం జరిగింది అని, వీరాచార ఆచారవంతుల సంప్రదాయం ప్రకారం అమ్మవారికి వివిధ రకాల సేవలు కొనసాగించి అమ్మవారి ప్రతిరూపాలైన పావనము ఘటము బుధవారం రోజు చందోలు,కొత్త రెడ్డిపాలెం,సంఘము ప్రాంతాలలో ఊరేగింపు జరిపి ఆలయమునకు చేరుట జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెనుగొండ కేశవరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

### - నేటి నుండి సందడే...సందడి. -స్వయంగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: వ్యవసాయాధారిత పశువుల్లో వృషభరాజాలు అగ్రగణ్యులు. వ్యవసాయం చెక్కుచెదరని ఒక కళ. కానీ పశువులతో వ్యవసాయం కనుమరుగైపోతున్న తరుణంలో ఎండ్ల పందాలకు ఊతమిచ్చి పశువులపై మమకారాన్ని పెంచే దిశగా అన్నదాతలు ఐక్యంగా ముందడుగు వేస్తున్నారు. యాంత్రిక వ్యవసాయం రాజ్యమేలుతున్న తరుణంలో ఎడ్లను పెట్టి పోషించే అన్నదాతలు కరవవుతున్నవేళ రాష్ట్రంలో నలుమూలల పందాలను ప్రోత్సహించి బహుమతులు అందజేసే నిర్వాహక కమిటీలకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే! లక్షలాది రూపాయలను వెచ్చించి ఒక ఎడ్ల జతను తయారు చేయడానికి రైతన్న పడే కష్టాన్ని ఒక్కసారి పరిశీలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎడ్ల జాతుల్లో ఈ పందాలకు తయారు చేసే గిత్తలు ఒంగోలు జాతి పశువుగా ప్రపంచస్థాయిలో ముద్రవేసుకొంది. జత ఎడ్లను పందెపు ఎడ్లుగా తిర్చిదిద్దడానికి ఒక రైతుకు నెలకు అయ్యే ఖర్చుతో మూడు కుటుంబాలు వినోదాత్మకంగా జీవించవచ్చు అనడంలో ఆశ్చర్యపడనవసరం లేదు. నిత్యం బండలాడు ఎడ్ల జతను కసరత్తు చేయించేటందుకు నిపుణులైన ఐదుగురు వ్యక్తుల అవసరం ఉంది.





ఆ తర్వాత ఎడ్ల జతకు ఆహార పానీయాలు మెనూ ప్రకారం తినిపించడానికి ఒక శిక్షకుడు అవసరం. ఆ ఆహారం విలువ ఎంత..? నిర్వాహకులు ఖర్చెంత..?నెలకెట్టుకొంటూ లెక్కకట్టుకొంటూ పోతే సామాన్యుల గుండెలదురుతుంది. పందెపు ఎడ్ల యాజమాన్యానికి మరోసారి హ్యాట్సాఫ్ చేయక తప్పదు. తాము ఒక రైతునని, నేను పందెపు ఎడ్లను ప్రోత్సహిస్తున్నానని, నా ఎడ్లు ఒక బహుమతి సాధించాయని, తమ కీర్తిని పదిమందిలో నిలబెట్టుకోటానికే ఎడ్లను పందాలకు సిద్ధం చేస్తున్నాడే తప్ప, వచ్చే బహుమతులు ఏ మాత్రమూ రైతన్నలను ఒరగబెట్టలేవు. పశువుల విలువ తెలిసిన కుటుంబంలో జన్మించిన స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రైతులను వెన్నంటి ప్రోత్సహిస్తూనే ఉన్నారు. మాజీ రెవెన్యూశాఖామంత్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి హయాం నుంచి పాడి గేదెలను ప్రదర్శన పెట్టించి ఉత్తమ బహుమతులను అందజేసి సంగం డెయిరీ పరిధిలో రైతులకు అనేక ప్రోత్సాహకాలను అందించడం గమనార్హం. నేడు ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ఛత్రం కింద బండలాగుడు ఎడ్ల జతలను జాతీయస్థాయిలో పందెములు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. హైందవ సంస్కృతిలో నందీశ్వరునికి ఎంతో ప్రాధాన్యత ఉంది. శివుని ముంగిట నంది ఒంగోలు గిత్త కావడం తెలుగు ప్రజలు హర్షించే విషయం. సాక్షాత్తు నందుల రూపాలయిన ఎడ్ల పందాలను చేబ్రోలు మండలం, వడ్లమూడి క్వారీ శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ప్రాంగణంలో నిర్వహించడం మరింత ఆనందం అభిమానుల నుంచి వెల్లువెత్తుతుంది. లక్షలాది రూపాయాల వ్యయప్రయాసలతో ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి మెమోరియల్ నిర్వహించడం హర్షణీయం. జాతీయస్థాయి ఎడ్ల పందాలకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి అభిమానులు పెద్ద సంఖ్యలో రావచ్చునని అంచనా వేస్తున్నారు. వచ్చిన వారికి ఈ పందాలను వీక్షించడానికి తగిన ఏర్పాట్లను చేయడంలో కమిటి సభ్యులు నిమగ్నమయ్యారు. స్వయంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఎడ్ల పందాలు జరిగే ప్రాంగణాన్ని పరిశీలించి, తగు సూచనలు చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి, ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఏర్పాటు చేసిన బస ఏర్పాట్లను, భోజన ఏర్పాట్లను నరేంద్రకుమార్ దగ్గరుండి పరిశీలించారు. ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో, వివిధ రకాల ఫ్లెక్సీ బ్యానర్లతో నింపారు. శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ప్రాంగణంలో పండుగ వాతావరణం తొణికిసలాడుతుంది.

## వావిలాల జీవితం నేడు రాజకీయ నేతలకు ఆదర్శప్రాయం కావాలి : డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్వాతంత్యసమర యోధులు కీర్తిశేషులు వావిలాల గోపాలకృష్ణయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని వారి నిడారంబరత, నిజాయితీ, త్యాగ నిరతని నేటి రాజకీయ నేతలు అలవర్చుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో కీ++శే++ గోపాలకృష్ణయ్య 22వ వర్ధంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు నాడు నేడు అనే అంశంపై చర్చా గోష్టి గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆంధ్ర గాంధీగా తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. నెహ్రూ, గాంధీల ఉదార భావజాలాన్ని సోషలిస్ట్, లౌకిక దృక్పథాన్ని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. తెలుగు ప్రజలు ధనస్వామ్యానికి బలమైన ప్రత్యామ్నాయ రాజకీయాలను కోరుకుంటున్నారని వివరించారు. నేటి రాజకీయాల్లో వావిలాల లాంటి నిజాయితీపరులకు అవకాశం, మద్దతు కల్పించడం లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య తన 13వ ఎటనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, 1952 నుండి వరుసగా స్వల్ప వ్యయం తో శాసన సభ్యునిగా 4 సార్లు ఎన్నికైనారని, జీవితం అంతా పేద ప్రజల అభ్యున్నతి కోసం ,సమాజ పురోగమనం కోసం కృషి చేశారని, నాగార్జునసాగర్ నిర్మాణంలో, గ్రంథాలయ ఉద్యమంలో, తెలుగు భాష అభివృద్ధిలో, మద్యపాన నిషేధ ఉద్యమంలో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో కీలక భూమిక వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. నేడు తెలుగు రాష్ట్రాలలో శాసనసభ్యులు 30 కోట్లకు పైగా వ్యయం చేసి గెలిచిన అనంతరం అత్యధిక అవినీతిపరులుగా మారుతున్నారని, సహజ వనరుల దోచుకుంటున్నారని ఇసుక, మద్యం, గనులు,



అధికారుల బదిలీలు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని అన్నారు. మన దేశ లోక్ సభలో 46 శాతం మంది సభ్యులు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు కూడా 79 శాతం క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, 90 శాతం పైగా కోటీశ్వరులు అని దేశంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో చట్టసభలకు పోటీ పడుతున్న వారు కేవలం 500 ధనిక కుటుంబాలు మాత్రమే అని ముఖ్యమంత్రి పదవికి 2,3 కుటుంబాలు మాత్రమే పోటీపడే స్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ వావిలాల సంస్థను పునర్జీవనం చేసి బహుముఖ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. భారతదేశంలో 1937 నుండి 1990 వరకు జరిగిన ఎన్నికలలో ధన ప్రభావం తక్కువగా ఉండేదని, నిజాయితీగల నాయకులు విలువలను ఆచరించే వారని తెలిపారు. నేడు రాజకీయాలలో ఏమాత్రం అవగాహన లేనివాళ్లు కేవలం అర్థ బలంతో చట్టసభలకు ఎన్నికవుతున్నారని, మన లోక్ సభలో 543 మంది లో 400 మందికి పైగా శతకోటీశ్వరులు ఉన్నారన్నారు. 1991 నుండి అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా విద్య, వైద్యం, రాజకీయాలు కార్పొరేటీకరణకు ప్రైవేటీకరణలకు మారినాయన్నారు. భారతదేశంలో ఎన్నికలలో ధన ప్రభావం తగ్గించడానికి దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. నాడు విశ్వవిద్యాలయ నుండి కళాశాలల నుండి విద్యార్థులు రాజకీయాలలో ప్రవేశించి బలమైన రాజకీయ నాయకులుగా ఎదిగే వారని నేడు బడా పారిశ్రామికవేత్తలు, బడా కాంట్రాక్టర్లు, వివిధ రకాల మాఫియాలను ప్రోత్సహించేవారు రాజకీయాల్లోకి వస్తున్నారని తద్వారా రాజకీయాలు అవినీతిమయంగా మార్చినారన్నారు. వావిలాల గోపాలకృష్ణయ్య మనవడు వావిలాల సంస్థ సంయుక్త కార్యదర్శి ,హైకోర్టు న్యాయవాది మన్నవ షోడేకర్ ప్రసంగిస్తూ 1989 నుండి 2002 వరకు వావిలాలతో పయనించానని ఎందరో దేశ ప్రముఖులతో పరిచయం అయ్యానని తెలిపారు. తన విద్యాభివృద్ధికి వావిలాల ఎంతో అండగా ఉండి తోడ్పడినారని వివరించారు. వావిలాల అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు పయనిస్తేనే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో వావిలాల గోపాలకృష్ణయ్య కీలకమైన పాత్ర పోషించారన్నారు. సత్తెనపల్లి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కర్ణాటకలో అధికార బదిలీకి ప్రత్యామ్నాయ వేదిక జాగో కర్ణాటక ఎంతో తోడ్పడిందని ఆంధ్రప్రదేశ్ లో బలమైన ప్రత్యామ్నాయ వేదికను రూపొందించి ఎన్నికలలో ధన ప్రభావాన్ని అడ్డుకట్ట వేసి ,నిజాయితీ పరులు గెలవడానికి తోడ్పడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ నేడు ఉన్న శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యని రోల్ మోడల్ గా తీసుకుని కృషి చేయాలన్నారు. నేటి రాజకీయాలలో ఆదర్శప్రాయులకు, నిజాయితీ పరులకు స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. డిస్ .దీక్షితులు, అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ ఓ. నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. చర్చ గోష్టి ప్రారంభించే ముందు వావిలాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## నర్సరీ రైతులతో సమావేశం

**రాజుపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రాజుపాలెం పోలీస్‌స్టేషన్‌లో అధికారులు నర్సరీ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలన్నారు. రిజిస్ట్రర్‌లను మెయిన్‌టిన్ చేయాలన్నారు. నారుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల నుండి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ. పి.కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో రాజుపాలెం ఎస్.ఐ. వేణుగోపాల్, ఉద్యానవనశాఖ అధికారి నవీన్‌కుమార్, ఏవో వెంకటనరసయ్య పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ

**రాజుపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** చలివేంద్రాన్ని గ్రామీణ సి.ఐ. పి.కిరణ్ బుధవారం ప్రారంభించారు. ఎస్.ఐ. వేణుగోపాల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. కిరణ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంచినీటి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ జగన్, రాజుపాలెం మాజీ సర్పంచ్ ఎస్.వలరాజు, ఏవో వెంకటనరసయ్య, నర్సరీ రామిరెడ్డి, కానిస్టేబ ల్స్ విజయ్, అంజిబాబు, అశోక్, కనకరాజు, రవితేజ, చెంచయ్య పాల్గొన్నారు.



## ఘనంగా అక్షయ తృతీయ పూజలు

**పెదకూరపాడు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు లోని శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అక్షయ తృతీయ పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. దానములు, సమాజ హితం కోరే మంచి పనులు అక్షయమైన




ఉన్నత ఫలితాలను ఇస్తుందని ప్రధానార్చకులు నుదురుపాటి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. వేసవిలో గొడుగు, పాదరక్షలు, మజ్జిగ, దద్దోజనం వంటి దానములతో పాటు చలువ పందిళ్ళు, జంతువులు, పక్షుల కోసం నీరు, గ్రాసము, ధాన్యపు గింజలు ఏర్పాటు చేయడం శుభములను చేకూరుస్తుందని తెలిపారు. విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు.

## నూతన వస్త్ర వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కన్నా


సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో పచ్చవ వారి నూతన వస్త్ర వేడుకకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులను ఆశీర్వదించారు. వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలను తెలియజేశారు. తొలుత ఎమ్మెల్యే కన్నాకు వస్త్ర వేడుక నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. కార ్యక్రమంలో కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు ఉన్నారు.

## బెట్టింగ్ యాప్స్‌తో యువకుని బలవన్మరణం

**పెదకూరపాడు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** బెట్టింగ్ యాప్స్‌తో అచ్చంపేట మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన సలీం (19) అనే యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకోవడంతో తల్లిదండ్రుల మందలింపు, స్నేహితుల అవమానంతో సలీం మనస్థాపానికి గురయ్యాడు. ఎలుకల పేస్ట్ తిని గుంటూరులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం కనుమూశాడు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు సలీం మృతితో శోకసంద్రంతో మునిగిపోయారు.



# రజనీకాంత్ చెప్పిన మాటే నన్ను సక్సెస్ చేసిందనుకుంటా..వెంకటేశ్



విక్టరీ వెంకటేశ్ తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత అభిరుచులపై ఎప్పుడూ ఆసక్తికరంగా స్పందిస్తుంటారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, కుటుంబ ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌ను, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఓ కీలక విషయాన్ని ఆయన పంచుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ తనకు ఇచ్చిన ఓ అమూల్యమైన సలహా గురించి వెంకటేశ్ వెల్లడించారు. తాను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి రజనీకాంత్‌తో తనకు మంచి అనుబంధం ఉందని వెంకటేశ్ గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ తన తండ్రి రామానాయుడుతో కూడా సినిమాలు చేశారని చెప్పారు. ఆ సమయంలో రజనీకాంత్ తనకు ఒక ముఖ్యమైన మాట చెప్పారని వెల్లడించారు. సినిమా విడుదల సమయంలో నీ పోస్టర్లు వేశారా, భారీ కటౌట్లు పెట్టారా అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించవద్దు. పోస్టర్‌లో నీ ముఖం సరిగ్గా కనిపిస్తుందా లేదా అని కూడా పట్టించుకోవాల్సిన పనిలేదు. నువ్వు చేయాల్సిందల్లా మంచి కథలు ఎంచుకుని, మంచి సినిమాలు చేయడం. అవే నిన్ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి అని రజనీకాంత్ హితవు పలికినట్లు వెంకటేశ్ వివరించారు. రజనీకాంత్ చెప్పిన ఆ మాటలనే తాను స్ఫూర్తిగా తీసుకున్నానని వెంకటేశ్ పేర్కొన్నారు. అప్పటినుంచి ప్రచారం, పోస్టర్లు, కటౌట్ల వంటి ఆర్భాటాలకు తాను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేవలం మంచి కథలను ఎంచుకోవడం, నాణ్యమైన చిత్రాలు చేయడంపైనే నా పూర్తి ఏకాగ్రత ఉంటుంది. అదే నన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నేను గట్టిగా నమ్ముతున్నాను అంటూ తన విజయ రహస్యాన్ని పంచుకున్నారు. తాను మొదటి నుంచి ఆధ్యాత్మిక భావనలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ విషయంలో రజనీ కాంత్‌తో తనకు సారూప్యత ఉందని కూడా వెంకటేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

తెర

# పహల్గాం దాడి మృతులకు ఫిలిం ఛాంబర్ నివాళి!

ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేత కానీ వారిలాగా అమాయకులపై విరుచుకుపడ్డారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చెయ్యాలంటూ దేశావ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికారులు ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భారత సైనికులు రంగంలో దిగారు. ఉగ్రవాదుల వేట మొదలు పెట్టారు. ఇకపోతే కశ్మీర్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నివాళి జరిగింది. ఈ క్రమంలో ఎంఎఎ మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అండ్ సీనియర్ నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ, ఈ ఉగ్రదాడి చాలా దురదృష్టకర మైన పరిణామం అన్నారు. ప్రశాంతకరమైన భారతదేశంలో ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ దాడికి ప్రపంచం మొత్తం కూడా బాధకు గురయ్యింది అన్నారు. మన దేశంలో మంచి మంచి పర్యాటక ప్రదేశాలు వున్నా, పక్క దేశాల వారు రావడానికి ఇష్టం చూపించట్లేదు అన్నారు. దానికి కారణం మనలో మనకే తేడాలు అన్నారు. ఆ తేడాలు పక్కన పెట్టి అందరం ఒకటిగా ఉందాం అన్నారు. భారతీయులంతా ఒక్కటిగా ఐక్యమత్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడానికి సిద్ధమైన అధికారులకు అండగా ఉందాం అని అన్నారు. టిఎఫ్టిసి కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ, జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడం కోసం ఉన్న ప్రోగ్రాంలన్ని క్యాన్సిల్ చేసుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఇదే పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నందుకు ప్రసన్న ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి థాంక్స్ చెప్పారు. ఇక తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన అమాయకులకు సానుభూతి ప్రకటించారు. బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమ, తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎప్పుడు కూడా అండగా ఉంటుంది భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అవగాహన కల్పిస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఈ ఘటనని సీరియస్‌గా తీసుకొని ముందుకు వెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంఎఎ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మాదల రవి మాట్లాడుతూ, ఉగ్రదాడిపై విరుచుకుపడ్డారు. చనిపోయిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు సిద్ధమైన అధికారులకు మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాలు సహకరించాలని కోరారు. ఇందుకు మొత్తం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భరత్ భూషణ్ దామోదర్ ప్రసాద్, మురళి మోహన్, ప్రసన్న కుమార్, అనుపమ రెడ్డి మాదల రవి, వల్లభనేని అనిల్, శ్రీధర్, తుమ్మలపల్లి రామకృష్ణ, మాణిక్, ప్రకాష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# 'త్రీ రోజెస్' సీజన్ 2 గ్లింప్స్



ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా, కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్ 2 కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ఈ సిరీస్‌లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీరోజెస్ సీజన్ 2లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్‌ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్‌తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.

# 'కిష్కింధపురి' ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్




యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ కిష్కింధపురి. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. ఫైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హార్రర్‌మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్‌లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అనే డైలాగ్‌ని ఇంటెన్స్‌గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్‌లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్‌లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి. ఈ గ్లింప్స్ టెక్నికల్‌గా విజువల్ వండర్‌గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ హంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది. ఫైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి, అతీంద్రియ అంశాల డెప్త్‌ని ప్రజెంట్ చేసే విఎఫ్ఎక్స్ వర్క్ టాప్ క్యాలిటీతో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్‌ను మనీషా ఎ దత్ నిర్వహిస్తున్నారు, డి.శివ కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటర్. ఈ ప్రాజెక్ట్ క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, సహ రచయిత దరాహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్ కె బాల గణేష్.

నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం–కౌశిక్ పెగల్లపాటి నిర్మాత – సాహు గారపాటి, బ్యానర్ – ఫైన్ స్క్రీన్స్ సమర్పణ–శ్రీమతి అర్చన, సంగీతం: సామ్ సిఎస్ ప్రొడక్షన్ డిజైన్–మనీషా ఎ దత్, ఆర్ట్ డైరెక్టర్– డి శివ కామేష్, ఎడిటర్– నిరంజన్ దేవరమానే, సహరచయిత– దరహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్: కె బాల గణేష్ స్టంట్స్– రామ్ క్రిషన్, నటరాజ్, జాషువా కోడైరెక్టర్– లక్ష్మణ్ ముసులూరి క్రియేటివ్ హెడ్ – కనిష్క.జి ప్రొడక్షన్ కంట్రోలర్ సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– టి సందీప్ పీఆర్వో వంశీ శేఖర్.

# 'లెవెన్' గ్రిప్పింగ్ ట్రైలర్



నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఉలగనాయకన్ కమల్ హాసన్ ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్‌తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. లాస్ట్ ఇయర్ వైజాగ్‌లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్ అనే ఇంటెన్స్ డైలాగ్‌తో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్‌ని మరింతగా పెంచింది. నవీన్ చంద్ర ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, సీరియల్ కిల్లింగ్ బ్యాగ్ డ్రాప్, డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ గ్రిప్పింగ్ టేకింగ్ ట్రైలర్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళాయి. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు ట్రైలర్‌లో కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు. డి.ఇమ్మాన్ బీజీఎం, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వున్నాయి. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటింగ్ రెసీగా వుంది. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు.



## మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# రెగ్యులర్ షూటింగ్‌లో 'శర్వా 38'



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ శర్వా38 కోసం ఫస్ట్ టైమ్ కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా రివిల్ చేశారు. దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా భోగి టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో గ్రాండ్ స్కేల్‌లో ప్రారంభమైయింది. వీటిలో కొన్ని భాగాలను కాన్సెప్ట్ వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ విజన్‌ని జీవం పోయడానికి ప్రొడక్షన్ టీం ఆరు నెలలు డెడికేషన్‌తో వర్క్ చేసి, దాదాపు 20 ఎకరాల భూమిని బ్రెత్ టేకింగ్ బ్యాక్ డ్రాప్‌గా మార్చింది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 1960ల ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో భోగి టెక్నికల్‌గా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ కాగ, సినిమాటోగ్రాఫర్, సంగీత దర్శకుడు, ఎడిటర్‌ను త్వరలోనే అనౌన్స్ చేస్తారు. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకత్వం: సంపత్ నంది, నిర్మాత: కేకే రాధా మోహన్, బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్, సమర్పణ: లక్ష్మీ, రాధా మోహన్ ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె పీఆర్వో: వంశీ శేఖర్.

# ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ తొలి చిత్రం!



వరలక్ష్మి పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబోతోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నమే ఈ చిత్రం. ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటి సారిగా తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్ స్టాప్‌గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్‌లో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యువతను విపరీతంగా ఆకట్టుకునే ఐదు అద్భుతమైన సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఒక పెద్ద సంగీత కుటుంభం నుండి మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు, అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియను న్నాయి. డెబ్బై ఐదు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్‌గా చేసిన ఒక అబ్బాయి, పదహారణాల తెలుగు అమ్మాయి ఈ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి నిర్వాహణ మర్రి రవికుమార్. ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ సంస్థలో నిర్మాత కనకదుర్గారావు పప్పుల ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు. త్వరలో ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను యూనిట్ సభ్యులు విడుదల చేయబోతున్నారు.

1-5Pg5exHNWMJQE_1-5Pg5exHNWMJQE.qxd 4/30/2025 10:58 PM Page 1





# భాక్రా మిగులునీటిని మాకిచ్చేయండి

## పంజాబ్‌కు హర్యానా సర్కారు విజ్ఞప్తి

**చండీఘర్, ఏప్రిల్ 30:** పంజాబ్‌వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హర్యానా అభ్యర్థిస్తోంది. లేకపోతే ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం ఉండదని వెల్లడించింది. భారత్ సింధూజలాల ఒప్పందం నిలిపివేత క్రమంలో హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ కీలకప్రకటనచేసారు. సింధుజలాల ఒప్పందంపరిధిలోని అతిపెద్ద ఆనకట్టల్లో భాక్రా ఒకటి. జూన్‌నాటికి భాక్రానంగల్ ఆనకట్టను ఖాళీ చేయడం అవసరం. అప్పుడే వర్షాకాలంలో నదీజలాలు నిల్వచేసుకోవచ్చు. రిజర్వాయరులో నీరులేకపోతే అదనపు జలాలు హరి–కె–పట్టాన్‌నుంచి పాకిస్థాన్‌లోకి వెళ్లిపోతాయని, అటు పంజాబ్ ఇటు హర్యానాకు ఎలాంటి మేలు జరగదని నాయ్‌సింగ్ చెప్పారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉన్నరోజులన్నీ నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలులేవు. ప్రస్తుతం అక్కడ ఆప్‌ప్రభుత్వం లేదు. అలాంటి సమయంలో ఢిల్లీప్రజలను శిక్షించేలా అలాంటిప్రకటనలు ఎందుకుచేస్తున్నారు. అసలు హర్యానాకు రావాల్సిన వాటా జలాలే అందుబాటులోకి రాలేదు. గతనెల భాక్రాబేస్‌మేనేజ్‌మెంట్‌బోర్డు విడుదలచేసిన నీటిలో పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీకి పోగా హరియానాకు మిగిలింది కేవలం 6800 క్యూసెక్కులుమాత్రమే ఉంది. ఇక న్యాయంగా హర్యానాకు వాటా ఇచ్చినా అది భాక్రా ప్రాజెక్టులో నిల్వ ఉండే నీటిలో 0.0001శాతంతో సమానం అని నాయబ్‌సింగ్ అన్నారు.

# మోస్ట్‌వాంటెడ్ హఫీజ్ సయీద్‌కు పాక్ పటిష్టభద్రత!



**లాహోర్, ఏప్రిల్ 30:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ కరుడు గట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా లాహోం లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు నిఘా సంస్థలు గుర్తించాయి. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హఫీజ్ ఇంటి వద్ద 24 గంటలూ ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని నిఘా సంస్థలు పసిగట్టాయి. అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది. కానీ, హఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముంబైలో 26/11 దాడికి కారకుడైన హఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది.



# వారంరోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు

## తిప్పికొడుతున్న భారత్ బలగాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సంయవనం పాటించాల్సిన పాకిస్థాన్ సరిహద్దులో వక్రబుద్ధిని ప్రదర్శిస్తోంది. నియంత్రణ రేఖ వద్ద దుశ్చర్యకు పాల్పడుతోంది. గత ఐదు రోజులపాటు సరిహద్దులోకాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన దాయాది దేశం తాజాగా బుధవారం 6వ రోజు కూడా భారత సైన్యంపై కాల్పులకు తెగబడింది. దీంతో పాక్‌భారత్ సరిహద్దులో రెండు దేశాల మధ్య ఏం జరుగుతోందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. గతఅర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని నాలుగు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పరగ్వాల్ సెక్టార్‌తో పాటు రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. అయితే భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ కాల్పులకు పాల్పడినట్లుగా పేర్కొన్నాయి. అటూ బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోనూ కవ్వింపు చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది. శత్రువుల దాడికి మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని సైనిక వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్‌ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. బుధవారం అర్ధరాత్రి అనేక రౌండ్ల కాల్పులు జరిగినట్లు శబ్దాలు వినిపించాయని పరగ్వాల్ స్థానికులు చెబుతున్నారు. దాదాపు 1012 రౌండ్ల కాల్పులు జరిగాయని, అందుకు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని పరగ్వాల్ నివాసి అంకుర్ సింగ్ తెలిపారు. అయితే దాదాపు 78 సంవత్సరాల తర్వాత ఈ రకమైన కాల్పుల విరమణ ఉల్లంఘన జరగడం చూశామని తెలిపారు. ప్రస్తుతం మేం హై అలర్ట్‌లో ఉన్నామని తెలిపారు.

# మాదేశంపై సైనిక చర్యకు భారత్ కుట్రలు

## పాక్ మంత్రి అతవుల్లా తరార్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిన మోడీ సర్కారు ఏ క్షణమైనా ఉగ్రమూకలకు సహకరించిన వారికి బుద్ధిచెప్పాలని భావిస్తోంది. మరోవైపు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రానున్న 24 గంటల్లో తమ దేశంపై భారత్ సైనిక చర్య చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని పాకిస్థాన్ సమాచార మంత్రి అతవుల్లా తరార్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సైనిక చర్య తీసుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకు కచ్చితమైన నిఘా సమాచారం మా దగ్గరఉంది. రానున్న 24నుంచి 36 గంటల్లో సైనిక చర్యలు తీసుకుంటుంది. మేంకుడా ఉగ్రవాద బాధితు లమే. బాధ్యతయుతమై దేశంగా పహల్గాం దాడికి సంబంధించి వాస్తవాలను తెలుసుకునేందుకు తటస్థ, పారదర్శక, స్వతంత్ర దర్యాప్తునకు సహకరిస్తామని ఇప్ప టికే చెప్పాం. అయినా సరే మా దేశంపై భారత్ సైనిక చర్యకు సిద్ధమవుతోంది. ఒకవేళ దాడికి పాల్పడితే ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది. దానికి భారత్ పూర్తి బాధ్యత వహిస్తుంది అని తరార్ వ్యాఖ్యలు చేశారు.



పహల్గామ్ ఉగ్రదాడి త్వరాత భారత్‌పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తీవ్రతరంచేయవద్దని అమెరికా పిలుపు నిచ్చింది. కశ్మీర్ పరిస్థితులపై మాట్లాడేందుకు అమెరికా, భారత్‌పాక్ రెండు దేశాలను సంప్రదిస్తున్నట్లు అమెరికా విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్, పాకిస్థాన్‌కు సంబంధించిన విదేశాంగ మంత్రులతో మాట్లాడతారని తెలిపారు. ప్రస్తుతం పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నామని అన్నారు.

మరోవైపు యూకే ప్రభుత్వం కూడా భారత్, పాకిస్థాన్ ప్రశాంతంగా ఉండి, రెండు దేశాల చర్చల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే పలు కీలకనిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాక్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లాలని గడువు విధించడం వంటి చేసింది. ఈ చర్యలతో పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతో పాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అను మతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



# ప్రపంచ ఆధ్యాత్మిక చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

**డెహ్రాడూన్, ఏప్రిల్ 30:** ప్రఖ్యాత ఆధ్యాత్మిక యాత్ర చార్ ధామ్ ప్రారంభమైంది. అక్షయ తృతీయను పురస్కరించుకొని గంగోత్రి, యమునోత్రి ధామ్‌ల తలుపులు తెరవడం వల్ల చార్ ధామ్ యాత్ర అధికారికంగా ప్రారంభించినట్లయింది. గంగోత్రి ధామ్ తలుపులు ఉదయం 10:30 గంటలు తెరుచుకోగా, యమునోత్రి ధామ్ తలుపులు ఉదయం 11:55 గంటలకు పూజారులు ఓపెన్ చేశారు. అనంతరం రెండు పుణ్యక్షేత్రాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. యాత్రను పురస్కరించుకొని రెండు ఆలయాలను పూల దండలతో అలంకరించారు. యమునా దేవి శీతాకాల నివాసం ఖర్సాలి నుంచి పల్లకీని యమునోత్రి ధామ్‌కు తీసుకొచ్చారు. యమున మాతా పల్లకీ ఉదయం 8.30 గంటలకు చేరుకున్నది. పూజ కార్యక్రమాల అనంతరం 11.55 గంటలకు ఆలయ తలుపులు తెరుచుకున్నాయి. అంతకుముందు పల్లకీ భైరవ ఆలయం నుంచి గంగాదేవీ పల్లకీ ఉదయం 8:30 గంటలకు గంగోత్రికి వచ్చింది. పూజ కార్యక్రమాల తర్వాత ఉదయం 10:30 గంటలకు వేద మంత్రాల నడుమ ఆలయ తలుపులు తెరిచారు. ఉత్తరాఖండ్‌లోని నాలుగు ప్రముఖ ఆలయాలైన గంగోత్రి, యమునోత్రి ఆలయాలు బుధవారం తెరుచుకున్నాయి.

ఇక కేదార్‌నాథ్ ఆలయం మే 2న, బద్రీనాథ్ ఆలయం మే 4న తెరుచుకోనున్నాయి. శీతాకాలం సందర్భంగా ఆరు నెలల పాటు ఆలయాల తలుపులు మూసివేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి చార్‌ధామ్ యాత్ర కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. భక్తుల యాత్ర సజావుగా జరిగేందుకు వివిధ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను అమర్చారు. అంతేకాకుండా ట్రాఫిక్‌ను నిర్మూలించేందుకు డ్రోన్లు కూడా ఉపయోగిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని జోన్లు, సెక్టార్లుగా విభజించి భారీగా పోలీసు బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు సాయం చేసేందుకు అదనంగా ఐదు పర్యటక పోలీసు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

# కోల్‌కతా హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

## 14 మంది మృతి, పలువురికి గాయాలు

**కోల్‌కతా, ఏప్రిల్ 30:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ హోటల్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 14మంది మృతి చెందినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. మరికొంత మందిని రెస్క్యూ బృందాలు రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఫల్పట్టి మచ్చువ అనే ప్రాంతంలో ఉన్న రితురాజ్ హోటల్‌లో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవిం చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే 10 అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరి 8 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అనేక మంది రక్షించారు. ఈ ఘటనలో దాదాపు 14మరణిం చగా, 13మంది గాయపడ్డారు. మృతుల్లో హోటల్ సిబ్బంది, మహిళ, ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సమా చారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని కోల్‌కతా పోలీసు కమిషనర్ మనోజ్ కుమార్ వర్మ తెలిపారు.


# వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ యుఎస్ చర్చలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** యూఎస్, భారత్ మధ్య వాణిజ్య సుంకాలపై చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో సమావేశంలో సుంకాలు, భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు భారత్‌తో సుంకాల చర్చలు బాగా జరుగుతున్నాయి. ఇండియాతో వాణిజ్య ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాను. భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడు వారాల క్రితం అమెరికాకు వచ్చారు. ఆ సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి కుదుర్చుకోవడానికి అమెరికా చాలా దగ్గరగా ఉందన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్య చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో దిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా వంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమని కొనియాడారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన తర్వాత అమెరికా ఇండియా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి లభించిందని వాన్స్ కార్యాలయం ప్రకటించింది. చర్చల కోసం నిబంధనలను ఖరారు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆర్థిక ప్రాధాన్యతల గురించి మరిన్ని చర్చలకు రోడ్ మ్యాప్‌ను కూడా నిర్దేశించింది. పరస్పర ప్రయోజనకరమైన రీతిలో ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చలు జరుగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ ప్రారంభంలో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అయితే 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా బ్రేక్ ఇచ్చింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ప్రతీకార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి.

# భారత్‌లో ఐస్‌క్రీమ్‌లు అమ్ముకుంటున్న పాక్‌మాజీ ఎంపి

**ఫతేబాద్(హర్యానా), ఏప్రిల్ 30:** పాకిస్థాన్ మాజీ ఎంపీ ప్రస్తుతం భారత్‌లో ఐస్‌క్రీములు అమ్ముకుంటున్నారు. పాక్ మాజీప్రధాని బెనజీర్ భుట్టో ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న దివాయా రామ్, హరియాణాలోని ఫతేబాద్‌లో ఐస్‌క్రీమ్ వ్యాపారం చేసుకుంటున్నారు. 25ఏళ్ల క్రితం భారత్‌కు వచ్చిన ఆయన ఇక్కడే స్థిరపడిపోయారు. తాజాగా భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసాలు రద్దు చేయగా ఈయన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన దివాయా రామ్ 1989లో మైనార్టీల రిజర్వ్ స్థానంలో ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా ఆయన కుటుంబంపై దాడులు మాత్రం ఆగలేదు. ఒకసారి దివాయా రామ్ కూతురిని కిడ్నాప్ చేసినా, ఆయన ఏం చేయలేకపోయారు. దీంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఎంపీ పదవికి రాజీనామా చేసి కుటుంబంతో సహా భారత్‌కు వచ్చేశారు. భార్య రాజో రాణి, 8మంది కుమారులు, ఇద్దరు కూతుళ్లు సహా 13 మంది వచ్చారు. ఆ తర్వాత ఒక కుమార్తె జన్మించగా, ప్రస్తుతం వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 30కి చేరింది. తొలుత నెల రోజుల టూరిస్ట్ వీసాతోవచ్చిన ఆయన, తర్వాత ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం ఐదేళ్లకు ఆయన వీసాను 2018 వరకు పొడిగించారు. 2018 వరకు వీసాతో ఉన్న దివాయా రామ్ కుటుంబం శరణార్థిగా భారత్‌లోనే ఉంటున్నారు. అనంతరం 2018లో వీసా గడువు పెంపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత తన వీసాగడువు పెంచడానికి స్థానిక నేతలతో పాటు అందరిచూట్టూ తిరిగారు. భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వీరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బిజెపి నేతలనుకలిసి రామ్ ఈ నేపథ్యంలోనే పౌరసత్వం కోసం దివాయా రామ్ బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బరోలిని కలిశారు. తన కుటుంబం పాకిస్థాన్ తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేదని పౌరసత్వం ఇప్పించేందుకు సాయం చేయాలని కోరారు. అక్కడికి వెళ్తే తన కుటుంబాన్ని అక్కడి ముస్లింలు వేధిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పాక్‌లో 50 డిగ్రీలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఎండలు మండిపోతున్నాయి. ఈ వారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకోవచ్చని, ఇది ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టవచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. పాకి స్థాన్ వాతావరణ శాఖ ఇప్పటికే ఏప్రిల్ 26 నుంచి 30 వరకు దేశంలో తీవ్ర వడ గాల్పుల పరిస్థితులు నెలకొంటా యని హెచ్చరికలు జారీ చేసింది. గత వారాంతంలోనే పాకిస్థాన్‌లోని మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్‌ను తాకాయి. బుధ, గురువారాల్లో ఇది 49 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఇసిఎండబ్ల్యూఎఫ్ వాతావరణ నమూనా అంచనా వేస్తోంది. అయితే, గత వారాంతపు ఉష్ణోగ్రతలను ఇదే మోడల్ సుమారు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా అంచనా వేసిందని, అందువల్ల వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 50 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని అంతర్జాతీయ ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. ప్రజలు అత్యవసర మైతేతప్ప బయటకు రావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకో వాలని పాకిస్థాన్ వాతావరణశాఖ పిఎండి సూచించింది. ఈ తీవ్రమైన వేడి ప్రభావం కేవలం పాకిస్థాన్‌కే పరిమితం కాలేదని తెలుస్తోంది. ఈ వారం పాకిస్థాన్‌తో పాటు భారత్, ఇరాన్, కువైట్, సౌదీఅరేబియా, ఇరాక్, ఖతార్, సుడాన్, యూఏఈ, ఒమన్, దక్షిణసుడాన్, బహ్రె యిన్, మాలి, సెనెగల్, చాద్, ఇథియోపియా, నైగర్, ఎరిత్రియా, నైజీరియా, బుర్కినా ఫాసో సహా మొత్తం 21 దేశాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ అంటే 110డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశంఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పహల్గాం దాడి సూత్రధారి లష్కరే కమాండర్ ఫరూఖ్



**శ్రీనగర్; ఏప్రిల్ 30:** జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గాంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. టూరిస్టులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరంచేసిన ఎన్‌ఐఎ (జాతీయ దర్యాప్తు సంస్థ)కు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. తాజాగా పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా కమాండర్ ఫరూక్ అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్‌ఐఏ అనుమానిస్తోంది. పెహల్‌గామ్ దాడి తర్వాత కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు జిల్లాల్లోని ఉగ్రవాదులు, అనుమానితుల ఇళ్లను బాంబులతో పేల్చేస్తున్నాయి. కుప్వారాలోని ఫరూక్ అహ్మద్ ఇంటిని కూడా భద్రతా దళాలు ఇటీవలే కూల్చేశాయి. అహ్మద్ ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

తన స్లీపర్ సెల్ నెట్‌వర్క్ ద్వారా గత రెండేళ్లుగా కశ్మీర్‌లో పలు ఉగ్రదాడులు నిర్వహించడంలో అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్‌ఐఏ గుర్తించింది. వీటిలో తాజాగా జరిగిన పెహల్‌గామ్ దాడి ఒకటి. ఇక పాకిస్థాన్‌లోని మూడు సెక్టార్ల నుంచి కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడేందుకు అహ్మద్ సహకరిస్తున్నట్టు ఎన్‌ఐఏ వర్గాలు తెలిపాయి. ఈ లష్కర్ కమాండర్‌కు లోయలోని పర్వత మార్గాల గురించి విస్తృతమైన పరిజ్ఞానం ఉందని పేర్కొన్నాయి. నిఘా వర్గాల అంచనాల ప్రకారం అహ్మద్ 1990 నుంచి 2016 వరకూ పాక్ – భారత్ మధ్య పలుమార్లు ప్రయాణించినట్లు గుర్తించారు. పెహల్‌గామ్ దాడి తర్వాత ఫరూక్ అహ్మద్ సహాయకులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గత రెండేళ్లుగా అహ్మద్ పాకిస్థాన్ నుంచి పనిచేస్తూ కశ్మీర్‌లోని తన నెట్‌వర్క్‌ను సంప్రదించడానికి సురక్షిత కమ్యూనికేషన్ యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు తెలిపాయి.

1-5Pg6exHMNWJQE.qxd:1-5Pg6exHMNWJQE.qxd 01/01/01 10:25 AM Page 1



# రాష్ట్రంలో ప్రశాంతంగా పాలిసెట్‌పరీక్ష

## -1,57,482 మందికి 1,39,749మంది హాజరు -2 న ప్రాథమిక కీ విడుదల -10న ఫలితాలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పట్టణ ప్రాంతాల్లో జరిగినపాలిసెట్ 2025పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల్లో వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 1,57,485 మందికి గాను 1,39,749 మంది హాజరయ్యారు. 2న ప్రాథమిక కీ విడుదల చేస్తామని,10న నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1.00వరకు అన్‌లైన్ పద్ధతితో పరీక్ష జరిగింది.94,512మంది బాలురకు గాను 84,961మంది హాజరయ్యారు.62,970మంది బాలికలకు గాను 54,788మంది హాజరయ్యారు.మొత్తంగా రాష్ట్ర వ్యాప్త హాజరు 88.74శాతం గా నమోదైంది.అనకాపల్లి,విశాఖపట్నం జిల్లాల విద్యార్థుల హాజరు 94శాతం గా నమోదై రాష్ట్రంలోనే టాప్‌స్థాయిలో నిలిచారు.పరీక్ష ప్రశాంతంగా జరగటానికి సహకరించిన జిల్లా కలెక్టర్లు,పోలీస్ అ ది కా ం ్ ల క ్ , ఎ ు ద ్ య శాఖాధికారులకు,విద్యుత్,రవాణా,విశ్వవిద్యాలయ ,ఉన్నత విద్యామండలి అధికారులకు,కళాశాల విద్యాధికారులకు,ఆర్టీసీ ఇతరప్రభుత్వ ఏజెన్సీలకు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్స్‌కు ఎస్‌బిటిఈటి చైర్మన్,డైరెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాల వారీగా పాలిసెట్‌కు హాజరైన విద్యార్థుల సంఖ్య శ్రీకాకుళం 13372మందికి గాను 10216మంది హాజరయ్యారు.విజయనగరం 8,133కి 6,938, పార్వతీపురం మన్యం 1680 కి 1160, విశాఖపట్నం 13,187 కి 12,363, ఏఎస్ఆర్ 2442 కి 1791. అనకాపల్లి 9049కి 8511, కాకినాడ 9558 కి 8845, ఈస్ట్ గోదావరి 5762 కి 5180, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ 4377కి 4026 మంది హాజరయ్యారు. ఏలూరు 4312 కి 3673, వెస్ట్ గోదావరి 7271 కి 6489,
ఎన్టీఆర్ జిల్లా 7661 కి 6803, కృష్ణా 4562 కి 4084, గుంటూరు 4856 కి 4128, పల్నాడు 4074కి 3552, బాపట్ల 2996 కి 2610,ప్రకాశం 4600 కి 3950,ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు 4081 కి 3528 మంది హాజరయ్యారు.తిరుపతి 5299 కి 4640, చిత్తూరు 2214 కి 1808, వైఎస్సార్ కడప 8272 కి 7271.
అన్నమయ్య 4433 కి 3982,అనంతపురం 8910 కి 7908 ,శ్రీసత్యసాయి 5332 కి 4724, కర్నూలు 7366 కి 6442, నంద్యాల జిల్లా 5682కి 5123 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

# ఆర్డీటి సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వద్దకు తీసుకెళ్లిన సంగతి ని మంత్రి గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డిటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహాకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రి కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

## సింహాచలం ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ సహా స్నేహితుడు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహ అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు. దీంతో విశాఖ కేజీహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఎంత మంది ఓదార్చినా.. ఎవరి తరం కావడం లేదు. అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు. పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు. మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం వాసి. ప్రస్తుతం సీతమ్మదారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది. కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు. ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇక మృతుల కుటంబాలు కేజీహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తుర్నున్నా. లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటామని ఆందోళన చేపట్టారు. మృతులు వివరాలు : 1. పత్తి దుర్గా స్వామి నాయుడు (29), మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా2. కుమ్మపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (28). మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా3. ఎడ్ల వెంకటరావు (60) అడవివరం, విశా4. పిల్లా మహేశ్ (30), చంద్రమపాలెం, మధురవాడ. విశా5. పిల్లా శైలజ (29) చంద్రమపాలెం, మధురవాడ. విశా 6. పైలా వెంకట రత్నం ఇసుక తోట, విశా7. గుజ్జార మహాలక్ష్మి (65) ఇసుక తోట, విశాఖ.గాయపడిన వారి వివరాలు: పైలా ప్రవీణ్ కుమార్ బాలాజీ నగర్,ఆరిలోవ.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం, డిప్యూటి సిఎం చొరవ చూపాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** అక్రమ మైనింగ్‌లో టీడీపీ, వైసిపి ప్రభుత్వాలు వైఖరి ఒకటే అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వెల్లడించారు. గూడూరు పట్టణం రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు చొరవ చూపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ మోడీ పర్యటన కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు, మంత్రులు విజయవాడ చుట్టూ చకోరి పక్షుల్లా నిరీక్షిస్తున్నారని అన్నారు. మోడీ శంకుస్థాపన చేసి పది ఏళ్ళు గడిచి అమరావతి స్మశానంలా మారిందని తెలిపారు. మోడీ దగ్గర చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్‌కు ప్రాధాన్యత ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు. మోడీ అమరావతి కోసం ఆనాడు ఢిల్లీ నుండి నీరు, మట్టి తెచ్చి చంద్రబాబు మొహంపై కొట్టారన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ఇస్తే మోడీని బిక్షం అడగాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా విషయంలో మోడీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ ఘటన జరిగిన జరిగిన మరుసటి రోజే బీహార్‌కి వెళ్లి మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల ప్రచారానికి వెళ్లడం సిగ్గు చేటు అన్నారు. సింధు జలాలను పాక్ కు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. టెర్రరిజన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వానికి సీపీఐ పార్టీ పూర్తి మద్దతు తెలియజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ చేస్తున్న వారే ఈ టీడీపీ ప్రభుత్వం లో చేస్తున్నారని ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని క్రిస్ సిటి సెజ్ లో భూములను 2016 , 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. 267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకుతో అధికారులు నష్ట పరిహారం చెల్లించక పోవడం దారుణమన్నారు. ప్రస్తుతం అధికారులు చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు, 2013లో భూ సేకరణ చట్ట ప్రకారం పట్ట కలిగిన రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తున్నారు.

## సింహాద్రినాధునికి భక్త నీరాజనం - కిటకిటలాడిన సింహగిరి



**సింహాచలం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. హరినామ స్మరణ తో సింహగిరి మారు మ్రోగిపోయింది. వరాహ వదనంతో మానవ శరీరం తో సింహ కాలంలో వీక్షణ మూర్తిగా దర్శనమిచ్చిన నరసింహుని చూసి భక్తులు పులకరించిపోయారు. ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతి రాజు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈవో కె సుబ్బారావు ధర్మకర్త కుటుంబానికి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ మంత్రి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పండితులు వరాహ నరసింహుడు కి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. సుమారు రెండున్నర గంటలు సమయంలో ధర్మకర్త కుటుంబానికి తొలి దర్శనం కాగా అనంతరం క్యూలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హోం మంత్రి వంగలపూడి అనిత, ఇన్‌చార్జ్ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ గుంబాబు పలువురు ప్రముఖులు హాజరై నిజరూప దర్శనం చేసుకున్న వారిలో ఉన్నారు. ఉత్సవంలో భాగంగా అర్ధ రాత్రి దాటిన తర్వాత సుప్రభాతంతో అర్చక స్వాములు స్వామివారిని మేల్కొల్పారు. పంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించారు. నాలుగు వేదాలు పురాణ ఇతిహాసాలు క్షేత్ర మహత్యం పారాయణం జరుగుతుండగా వైదిక పెద్దలు ఆలయంలోకి వెళ్లి మూలవిరాటుపై ఉన్న శ్రీ గంధాన్ని తొలగించారు. సుమారు అర్ధగంట పాటు అత్యంత నియమ నిష్టలతో వేదికలు పవిత్ర కార్యాన్ని జరిపి చందనాచిత్తుడైన వరహా నరసింహుని నిజరూపంలోకి వచ్చిన వెంటనే భారీ వర్షం కురిసింది. చందన స్వామి నిజరూప దర్శనం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది దుర్ఘటనతో అధికారులు మధ్య లోపం కొరవడింది.

## ఆత్మహత్య చేసుకున్న కుమారుడు జీర్ణించుకోలేక తండ్రి కూడా ఆత్మహత్య!


**గంగవరం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఒకే ఇంట్లో 90 రోజుల్లో మనస్థాపంతో తండ్రి, కొడుకు బలవన్మరణంకు పాల్పడిన విషాద సంఘటన పలమనేరు నియోజకవర్గం చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి.. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా.. పలమనేరు మున్సిపాల్టీ మారెమ్మగుడి వద్ద నివాసం ఉంటున్న వెంకటరమణ,వనజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, చిన్న కుమారుడు కిరణ్‌కుమార్(27) వైద్య వృత్తిని అభ్యసించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దంత వైద్యుడిగా స్థిరపడిన అతను ఓ అమ్మాయిని ప్రేమించి ప్రేమ విఫలం కావడంతో మూడు నెలల క్రితం బెంగళూరులో తాను ఉంటున్న గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు.ఎన్నో కష్టాలు పడి కొడుకుని వైద్యున్ని చేస్తే అతను బలవన్మరణంకు పాల్పడ్డాడు.చిన్న కొడుకే జీవితంగా భావించిన తండ్రి కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక మూడు నెలలుగా మతిస్థిమితం కోల్పోయి మనోవేదనతో నిర్జీవమైనాడు.ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం భార్యకు చిన్నూరు గ్రామం వరకు వెళ్ళి వస్తానని చెప్పి తన ద్విచక్రవాహనంలో మండలంలోని దండపల్లె,శంకర్రాయల్‌పేట రహదారిలోని కౌండిన్య నది సమీపంలోని చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల ద్వారా విషయం తెలుకున్న గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గమ్మ ఆలయంలో వైభవంగా మహాలక్ష్మి యాగం



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** దుర్గమ్మ వారి ఆలయంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. అనంతరం వేదోక్తంగా పూర్ణాహుతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకస్వాములు పాల్గొన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు.

## కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షలు విరాళం



**కాణిపాకం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న కాటేజి నిర్మాణ పథకానికి ఓ భక్తుడు బుధవారం 6.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన వెంకట లక్ష్మి, నరసింహస్వామిలు కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షల రూపాయలను డీడీ ద్వారా విరాళంగా అందజేశారు. దాతలు కుటుంబ సభ్యులతో కలసి విరాళ మొత్తాన్ని ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## చున్నీ మెడకు చుట్టేసి యువతి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30( ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా,కేసన కుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు మోహన్ కృష్ణతో 9 నెలల క్రితం వివాహమయింది.మోహన్ కృష్ణకు ఈ మధ్యే అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో వారి జీవితం మారిపోయిందని ఆనంద పడ్డారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా భృగుమహర్షి,శ్రీనివాస మఖితిరునక్షత్రం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేతంలో బుధవారం వైఖానస ఆచార్యులు భృగుమహర్షి,శ్రీనివాసమఖి తిరునక్షత్రోత్సవాలు జరిగాయి. ఆస్థానమండపంలో ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు ,వైఖానస దివ్యసిద్ధాంత వర్ధినీ సభ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో ఆగమపండితుడు ప్రభాకరాచార్యులు, దివ్యసిద్ధాంత వర్ధనీ సభ అధ్యక్షుడు రాఘవదీక్షితులు, కార్యదర్శి శ్రీనివాసదీక్షితులు, ఇద్దరూ మహానుభావులు చేసిన సేవలను గుర్తుచేశారు.

## మే6నుండి పద్మావతిపరిణయోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణవనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడురోజులు పద్మావతిపరిణయోత్సవాలు నిర్వహించడం పరిపాటి. మేనెల 6వతేదీ నుండి 8వతేదీ వరకు మూడురోజులు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్సవమండపంలో ఈ వేడుకలు జరిపిస్తారు. పరిణయోత్సవాల్లో తొలిరోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై. మూడోరోజు గరుడవాహనంపై పరిణయమండపానికి వేంచేపుచేస్తారు. మనోవైపు శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయమండపం చేరుకుంటారు. అక్కడ కల్యాణోత్సవ ఘట్టం,పూబంతులాట, నివేదనలు, కొత్తవస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మూడురోజులు పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.


## తిరుమలేశుని అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తెలంగాణ ఎంఎల్ఎ రాజాసింగ్, ఆర్‌సిబి కేప్టెన్ రంజిత్ పడిదర్, యంకపాటిల్, జితేందర్‌శర్మలు,ఛత్రపతి శివాజీకుటుంబసభ్యులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనం ఆనందం

### - తిరుమలలో శ్రీలంక మాజీఅధ్యక్షుడు గోటబయరాజపక్సే



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని శ్రీలంక మాజీఅధ్యక్షుడు నందసేనగోటబయరాజపక్సే విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని మహద్వారంకు మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాంగళ్యపూజ పేరుతో భక్తులను మోసంచేస్తున్న టిటిడి ఉద్యోగి అరెస్టు



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో తిరుమలలో మఠంలో మాంగల్యపూజ పేరుతో మహిళలను బురిడీకొట్టించి నమ్మించి నగదు తీసుకుని మోసం చేసిన తమిళనాడు నిందితుడ్ని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. ఏకంగా టిటిడి ఉద్యోగినంటూ నమ్మించి మాంగళ్యపూజ తిరుమలలో చేస్తానని నమ్మబలికాడు. చాలామంది అమాయక మహిళలను మోసం చేయడంతో వెలుగుచూసింది. నాగరాజు అనే వ్యక్తి టిటిడి ఉద్యోగి పేరుతో తిరుమలలో ఆలయం వద్ద, అఖిలాండం వద్ద ఉండే అమాయక మహిళలను నమ్మించేవాడు. అంతేగాక కుటుంబంలో సంతోషం, సమస్యలు తొలగిపోయి సంతోషంగా ఉంటారని నమ్మించి ఇందుకు తిరుమలలోనే మాంగల్యపూజ చేస్తానని తమిళనాడు ఉచిమహాళీ, కోయంబత్తూరు శరణ్య, తిరువళ్ళూరుకు చెందిన లక్ష్మిఅనే మహిళలను పూజల పేరుతో నమిమంచి బంగారు,నగదు కాజేశాడు, మాంగల్యపూజ పేరుతో పూజలు చేస్తే మీకు టిటిడి ఉద్యోగాలు వస్తాయని నమ్మించాడు. అందిన ఫిర్యాదులతో నిందితుడు నాగరాజును సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమల 2టౌన్ సిఐ రాముడు సిబ్బంది అరెస్టు చేశారు. అతని నుండి 132గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 13లక్షలు రూపాయలు విలువైనవి, కొంత నగదును స్వాధీనం చేసుకున్నార. తమిళనాడులో కూడా అతనిపై 20కిపైగా కేసులు ఉన్నాయని తిరుమల డిఎస్పీ విజయశేఖర్ తెలిపారు.నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ రాముడు తెలిపారు.

## పర్యాటక, స్వయం ఉపాధిరంగంలో రాణించేందుకు శిక్షణ - మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతఇస్తున్నట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,పురపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పర్యవేక్షణలో దృష్ట్యా మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు వారికుటుంబ సభ్యులు పలురకాల జీవనోపాదులు ద్వారా పర్యాటక రంగంలో ఉపాధి కల్పనలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో 4000 వేల మంది సంఘ సభ్యులకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు,.బుధవారం స్వయం సహాయక సంఘ సభ్యులు టూర్ గైడ్, ఫెసిలేటర్, హౌస్ కీపింగ్, పారిశుద్యం క్లీనింగ్ నిర్వహణ, తృప్తి కాంటీన్స్, హోమ్‌స్టే ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీ, స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తుల ప్రదర్శనలు మరియు అమ్మకాలు, మహిళా మార్ట్, ఫుడ్ ట్రక్ గెస్ట్ హౌస్ కేర్ టకేర్, ఫ్రంట్ ఆఫీసు మేనేజ్మెంట్, ఫుడ్ అండ్ బేరరేజీ సర్వీసెస్, స్ట్రీట్ ఫుడ్ వెండర్ నాచురలిస్ట్, వెహికల్ పార్కింగ్ నిర్వహణ, కార్యకలాపాలను చేపట్టేందులో స్వయం సహాయక సబ్యులకు మెప్మా సిబ్బందికి ఈ రోజు మెప్మా ప్రధాన కార్యాలయంలో ట్రైనింగ్ ఇవ్వడం ఇచ్చారు. మెప్మా మిషన్ డైరెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంక్ ఋణాలు ఇప్పించడం తో పాటు ఆసక్తి వున్నవారికి ఈ పర్యాటక రంగంలో ఉపాధి కొరకు ట్రైనింగ్ ఇచ్చిన హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేయడం జరుగుతుంది.

గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు త్వరలో తీసుకొస్తాం

# మే డే సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్30:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు-2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

# సింగరేణి అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

## సిఎస్ రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ బలరామ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావును బుధవారం సాయంత్రం బలరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా వ్యవహరించిన సమ యంలో సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని ఈ సందర్భంగా బలరామ్ తెలిపారు. అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బోధన పరిశోధన విస్తరణ లక్ష్యాలతో ఆచార్య ఎన్జీరంగా వ్యసాయ విశ్వవిద్యాలయం

-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలకు వ్యవసాయ శాఖమంత్రి కింజరపు అచ్చన్నాయుడు ముఖ్యఅతిధిగా హాజరై,వ్యవసాయ ప్రదర్శన ప్రారంభించారు.కార్యక్రమానికి గౌరవ ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పర్చూరుశ్రీ,ఏలూరు సాంబశివరావు,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్,వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీరావు,మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు పికెటిఎస్ఎయు విసి ఆల్డాస్ జానయ్య,శ్రీవేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం,విసి జేవి రమణ,డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విసి డాక్టర్ కె.గోపాల్,ఏపిమత్స్య విశ్వవిద్యాలయం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి.సుగుణ,రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు పూర్వ ఎక్స్ వైస్ చాన్సలర్ డాక్టర్ దామోదర్ నాయుడు,విశ్వవిద్యాలయం మాజీ అధికారులు ఈ వజ్రోత్సవ వేడుకల ప్రారంభ సభకు హాజరయ్యారు.కార్యక్రమంలో సుమారు 150 వరకు వ్యవసాయ అనుబంధ రంగాల స్టాల్స్,విశ్వవిద్యాలయాల స్టాల్స్, ప్రైవేట్ ఇండస్ట్రీ నుంచి స్టాల్స్ పెట్టి వ్యవసాయ సాంకేతిక సంబంధించిన అనేక అధునిక టెక్నాలజీని వస్తువుల్ని ప్రదర్శించడం జరిగింది.గౌరవ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీ దేవి 60ఏళ్ళలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని రాబోయే కాలంలో సాధించబోయే ప్రణాళికలను వివరిం చారు.ముఖ్య అతిధిగా హాజరైన వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రపంచంలో అన్ని రంగాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానాల్లో ఉన్నారని వ్యవసాయ విద్యను నాలుగు గోడల మధ్యకాకుండా పంట పొలాల్లో నేర్చుకోవాలనే దృక్పదంతో గ్రామీణ పని అనుభవ పథకాన్ని ఈ విశ్వవిద్యాలయమే మొట్టమొదటిసారిగా ప్రారంభించి దేశంలోనే వివిధ విశ్వవిద్యాలయాలకు రోల్ మోడల్గా నిలిచిందని,ఈ విశ్వవిద్యాలయాన్ని సమీకృత పరిపాలన భవనాన్ని దేశంలోనే అత్యుత్తమ ఐకానిక్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం గురించి ప్రగతిపై తయారు చేసిన విడియో ని విడుదల చేశారు.

# రవాణా భద్రతకు సారథి పోర్టల్: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా భద్రతను ఆధునీకరించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం సాయంత్రం సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సారథి పోర్టల్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ధేశకత్వంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్ఫర్ మేటిక్ సెంటర్ ద్వారా అభివృద్ధి చేసిన డిజిటల్ సేవలు అయినా సారథి పోర్టల్తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రవాణా శాఖలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సాంకేతిక పరమైన మార్పులతో రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడకుండా, అంగవైకల్యం జరుగకుండా చూసుకోవాలన్నారు. రవాణా, రోడ్డు భద్రతలపట్ల డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగాణలో ఇవీ పాలసీ తెచ్చామన్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాలన్నారు. లైసెన్ రెనువల్స్ లో, వాహనాల రిజిస్ట్రేషన్లో బ్రోకర్లకు తావులేకుండా చేయాలన్నారు. బీసీ కులగణన 42 శాతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమాల్ యాదవ్, రవాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వికాస్ రాజ్, కమీషనర్ సురేంద్రమోహన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ ఆర్డిఓ ఎర్రి స్వామి, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, బోయిన్పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబులతో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సులో మహిళ ఆత్మహత్యాయత్నం

**చింతలపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** చింతలపాలెం మండలంలో భూభారతి అవగాహన సదస్సు జరుగుతుండగా దొంగల నాగరాజు పెట్రోల్ బాటిల్ తో తల్లి వీరమ్మ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. భూ సమస్యల పై సమావేశం జరుగుతుండగా తమ భూసమస్యను పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అదికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, రైతులు అడ్డుపడి తల్లి కొడుకులకు నచ్చచెప్పారు. తమ భూమి విషయంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించి, భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందని, తమ భూసమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## ఇది బిసిల పోరాట విజయం : జాజుల శ్రీనివాస్గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇది బీసీల పోరాట విజయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్గౌడ్ ఒప్రకటనలో తెలిపారు. ఆలస్యంగానైనా కులగణన పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కులగణన చేపట్టాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు ఉద్యమిస్తున్నారని, ముఖ్యంగా ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో మహా ధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్న ఈ ధర్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం జరిగిం దని, దీనితో కులగనన డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చ జరగడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లుగా తాము భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కూలగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగనణ చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం దేశవ్యాప్తంగా కులగనణ డిమాండ్ను జాతీయస్థాయిలో ఒకఎజెండాగా తీసుకొచ్చారనిఈసందర్భంగా రాహుల్ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జూజుల పేర్కొన్నారు.

# రైతుకు భరోసా..భూభారతి చట్టం

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం: రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




బుధవారం భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హాజరైన ప్రజలు

చిన్న చింతకుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రైతన్నకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టంతో రైతులకు భరోసాగా నిలుస్తుందని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు బుధవారం మండలంలోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద చిన్న చింతకుంట కౌకుంట్ల మండలాలకు సంబంధించిన రైతులకు భూభారతి అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల అభిప్రాయం లేకుండానే నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులతో తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన దుయ్యబట్టారు ఈ భూభారతి చట్టాన్ని తీసుకురావడానికి దేశంలోని 18 రాష్ట్రాలలో అధికారుల బృందం పర్యటించి అక్కడి వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామని ఆయన తెలిపారు ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి గాను అధికారుల చుట్టూ తిరగలేక రైతన్నలు ఎన్నో అవస్థలు పడ్డారని అలాంటి అవస్థలను పడకుండా రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అక్కడనే పరిష్కారం లభిస్తుందని ఇది రైతులకు ఎంతో ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ భూభారతి చట్టంలో 18 అంశాలను పొందుపరిచామని ఈ అంశాలతో భూ సమస్యలను పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈనెల 14న భూభాగ చట్టాన్ని నాలుగు జిల్లాలలో అవగాహన సదస్సుల పేరిట రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఇకపై నేరుగా రెవిన్యూ అధికారులే గ్రామాలలోకి వెళ్లి గ్రామ ప్రజలకు రైతులకు ఈ చట్టం పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ సర్వేయర్లు 300 పైగా ఉన్నారని వీటిని 1000 కి పెంచుతామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టం చారిత్రాత్మకమని ఈ చట్టం ద్వారా రైతన్న భూమికి భద్రత నిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో దేవరకద్ర కొత్తకోట మండలాలలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో రెవిన్యూ కార్యాలయము ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల సంఖ్యను పెంచాలని మంత్రికి విన్నవించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతితో రైతుల కష్టాలు తొలుగుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికి సభ వద్దకు తీసుకువచ్చారు. అక్కడ జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది. ఈ సభలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక సంస్థల డిప్యూటీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డీఓ నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కతలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సిసి కుంట కౌకుంట్ల మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి




**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 594 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. 593 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు, 580 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 374 మంది, 550 ఆపైన మార్కులు సాధించిన వారు 3969 మంది విద్యార్థులు ఉన్నారని ఆమె తెలిపారు. ఇంగ్లీషులో 10866 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సోషల్లో 10320 మంది ఏ గ్రేడ్, సెకండ్ లాంగ్వేజ్లో 10158 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సైన్స్లో 9983 మంది ఏ గ్రేడ్, మ్యాథ్స్లో 9898 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, ఫస్ట్ లాంగ్వేజ్లో 9786మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. అదేవిధంగా మొత్తం 11482 మంది విద్యార్థులకుగాను శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కుగాను 531, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతం. అత్యధిక బ్రాంచ్లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు, 100 లోపు ర్యాంకులు 19 మంది, 1000 లోపు ర్యాంకులు 123 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని తెలిపారు.

శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో దేశంలోగాని, రాష్ట్రంలోగాని మరే ఇతర విద్యా సంస్థ లేదని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఓఐపియల్, సిఐపియల్, యమ్పియల్, ఐకాన్, సిబ్యాచ్, యస్బ్యాచ్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్,అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నా యని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజ యానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర నిర్ణయం చారిత్రాత్మకం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఒప్రకటన తెలిపారు.బీసీ సంఘాల, బీసీ ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల వ్యక్తం చేస్తున్నామన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనగణనలో కులగణన చేయాలని గతంలో సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించామనికృష్ణయ్య తెలిపారు.

## కులగణన పేరుతో కాంగ్రెస్, మిత్రపక్షాలు స్వార్ధపూరిత రాజకీయాలు

### కేంద్రమంత్రి కిషన్రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కుల గణన పేరుతో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అన్నారు. బుధవారం ఈ మేరకు కేంద్ర మంత్రి మాట్లాడుతూ కులగణను రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. గతంలో మోడీ సర్కారు అగ్రవర్ణ పేదలకోసం 10 ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తీసుకుని వచ్చిందన్నారు. 1881 నుంచి 1931 కులగణన జరిగేది, కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదన్నారు. 1951లో జరిగిన కులగణనలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన గణాంకాలను మాత్రమే లెక్కించారని అన్నారు. ఇది ఇవాళ కేంద్రప్రభుత్వం సడన్గా తీసుకున్న నిర్ణయం కాదు. 18 సెప్టెంబర్ 2024. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాటాడుతూ కులగణనపై సరైన సమయంలో అందరికీ తెలియజేస్తామని చెప్పారు. తదనుగుణంగానే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం వెల్లడించిందన్నారు.

## నీట్ అడ్మిట్ కార్డులు విడుదల చేసిన ఎన్టిఏ

### 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్తోపాటు బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2025 యూజీ పరీక్షకి సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టిఏ) బుధవారం విడుదల చేసింది. ఈ నెల 4న దేశ వ్యాప్తంగా నీట్-2025 పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యార్థులకి సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎన్టిఏ విడుదల చేసింది. దీంతో విద్యార్థులు తమకు ఎక్కడ పరీక్షా కేంద్రం వచ్చిందో తెలుసుకొని అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మే 4న నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అడ్మిట్ కార్డు కోసం .. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# టెన్త్ ఫలితాల్లో గురుకులాల హవా

### 97.79 శాతంతో బిసి గురుకులాలు

### 97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోని గురుకులాలు ఉత్తీర్ణత సత్తా చాటాయి. 97.79 శాతంతో రెండో స్థానంలో బిసి గురుకులాల విద్యార్థులు సాధించారు. 17431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 17046మంది ఉత్తీర్ణత సాధించారు. 243 గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణతను 143 పాఠశాలలు సాధించాయి. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ కార్య దర్శి శ్రీధర్, ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. **97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు:** 10వ తరగతి ఫలితాల్లో ఎస్సీ గురుకులాలు 97 .71 శాతం ఉత్తీర్ణత సాధించాయి. గురుకులాల్లోని 113 విద్యాలయాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి తెలిపారు. ఈ ఏడాది మార్చిలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్) లో చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 235 పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను మొత్తం 17,712 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,307 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 92.78శాతం కాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థలో నమోదైన ఉత్తీర్ణత శాతం 97.71శాతం. 113 గురుకులాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 99 శాతం 95 శాతం వరకు 88, 95 శాతానికి దిగువగా ఫలితాలను సాధించిన గురుకులాలు 34.

# ప్రతిధ్వనించిన నారాయణ స్కూల్స్ విజయశంఖారావం

## 594/600 మార్కులతో స్టేట్ టాప్ మార్కుతో మరోసారి సత్తాచాటిన నారాయణ. అన్ని సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 36876



**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:**తెలంగాణ ఎస్.ఎస్.సి 2025 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. స్టేట్లోనే అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థిని శ్రీమారెడ్డి (హెచ్.టి.నెం: 2521108194) 594 మార్కులతో చరిత్ర సృష్టించింది. అదేవిధంగా 593, 583, 592 వంటి టాప్ మార్కులతో పాటు 590 ఆపైన మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా పి, సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మరియు నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు శ్రీమతి రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5909, సైన్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5702, సోషల్ సబ్జెక్టులో ఎ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 6485, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 7124, ఫస్ట్ంబ్వేజ్ ఎ గ్రేమ్లు సాధిం చిన విద్యార్థులు 5789, సెకండ్ లాంగ్వేజ్లో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5867 మొత్తంగా ఏ గ్రేడ్లు 36876మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 517గా ఉందన్నారు. తెలంగాణలో 517 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణలో 8059 మంది విద్యార్థులలో 99.4 ఉత్తీర్ణతా శాతం సాధించిన ఘనత ఒక్క నారాయణకే దక్కిందన్నారు. 66 బ్రాంచీలలో 100 పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారిసిలబస్లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓస్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్ బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కుల్లోనైనా పదవ తరగతి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎల్లప్పుడూ నారాయణే నెం.1 స్థానంలో నిలుస్తుందని నారాయణ స్కూల్స్ డైరెక్టర్ డా పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పటిష్టమైన ఆకథమిక్ ప్రోగ్రామ్స్, ప్రధాన సబ్జెక్టులపై స్ట్రాంగ్ ఫౌండేషన్, సబ్జెక్టులోని కాన్సెప్టులను ఇట్టే అర్థం చేసుకునేలా టీచింగ్ మెథడాలజీ నారాయణ విజయానికి అసలైన రహస్యాలని పేర్కొన్నారు. కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో ఎగ్జామ్స్ అన్ని ఆన్లైన్లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్లైన్ ఎగ్జామ్స్పై శిక్షణ అందించేందు ఎన్బెర్న్ ప్లాట్ఫామ్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఫ్లాట్ ఫామ్లో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురైయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టిననట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురి అయ్యి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. నారాయణ డైరెక్టర్ శరణి నారాయణ మాట్లా డుతూ విద్యార్థుల్లో ప్రతిభ మెరుగు పరిచేందుకు నారాయణ అధ్వాన్స్ గా ఆలోచిస్తుందన్నారు. పక్కా ప్లానింగ్తో బోర్డ్ పరీక్షలతో పాటు ఒలింపియాడ్, ఇతర పోటీపరీక్షలకు సన్నద్ధం చేయటం నారాయణ ప్రత్యేకత అని తెలియ జేశారు. డైలీ ప్రాక్టీస్ టెస్టు (డి.పి.టి) పార్ట్ టెస్టు, స్కిల్ టెస్టు మరియు ప్రత్యేకమైన కాలిగ్రఫీ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిస్క్రిప్టివ్ ఎగ్జామ్స్ పై ప్రత్యేక వర్క్ షాప్స్ నిర్వహణతో విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం నింపుతున్నామన్నారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణం అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

01-05pg10exHMNWJQEB.qxd:01-05pg10exHMNWJQEB.qxd 01/01/01 10:49 AM Page 1



# ప్లేఆఫ్స్ నుంచి సిఎస్కే ఎస్కేప్

## లోపాలను సరిదిద్దుకోని టీమ్

## చెన్నై దుస్థితికి కారణాలెన్నో



**న్యూఢిల్లీ:** ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ప్రస్థానం దాదాపుగా ముగిసినట్లే, ఐదుసార్లు చాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023 లో చివరిసారిగా చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కొత్తజోష్‌తో కనిపించిన సీఎస్కే ఆ జోరును ఈ టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటికే 7 ఓటము లతో -1.302 నెట్ రన్ రేటుతో అట్టడుగున 10వ స్థానంలో నిలిచిన సీఎస్కే మిగతా 5 మ్యాచ్‌ల్లో (ఈ నెల 30న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌తో సహా) పరువు కోసం బరిలోకి దిగనుంది. తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశముంది. ఈ దుస్థికి గలకారణాలను, లోపాలను అధిగమించడంలో సైతం ఘోరంగా విఫలమైంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోక పోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానిం చాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడం తోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. కొత్త ఆటగాళ్ల సైతం సూపర్ ఫ్లాప్ అయ్యారు. ఈ సీజన్ లో దేశవాళీ సినియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు. వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రివిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. ఇక ఈ ఐపీఎల్ సీజనులో చెపాక్ కోట దాదాపు బద్దలైనట్లే. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్దానికి పైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## బాక్సింగ్‌లో మరో 21 స్వర్ణ పతకాల కోసం భారత్‌కు అర్హత

### ఇప్పటికే ఖాయమైన 43 పతకాలు



**న్యూఢిల్లీ:** జూనియర్ ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్ము రేపుతున్నారు. ఆరుగురు మహిళలు సహా మొత్తం ఏడుగురు బాక్సర్లు అండర్17 ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటికే 43 పతకాలు ఖాయం చేసుకుంది. తాజాగా అండర్15, అండర్17 విభాగాలలో మరో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం అర్హత సంపాదించి తలపడనున్నారు. అలాగే అండర్ 17 మహిళల కేటగిరీలో అహాన శర్మ (50కిలోలు), ఖుషీచంద్ (44 -46కిలోలు), జనత్ (54కిలోలు), సిమ్రన్‌జీత్ కౌర్ (60కిలోలు), హారిస్కా (63కిలోలు), అన్షిక (80+కిలోలు) ఫైనల్లో ప్రవేశించారు. పురుషుల అండర్ 17 కేటగిరీలో దేవాన్ష్ (80కిలోలు) పసిడి పతక పోరుకు చేరాడు. అలాగే అండర్-17లో మరో ఏడుగురు బాక్సర్లు ఫైనల్‌కు అర్హత సాధించారు. ఇందులో ఆరుగురు మహిళా బాక్సర్లు కూడా ఉన్నారు. దీంతో అండర్-17, అండర్ 15 కేటగిరీలో మొత్తం 21 మంది బాక్సర్లు బంగారు పతకాల వేటలో ఉన్నారు. అండర్-17 మహిళల కేటగిరీలో అహనా శర్మ (50 కేజీలు), అక్మరల్ అమంటైవా (కిర్గిస్తాన్)పై నాకౌట్ విజయం సాధించి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఖుషి చాంద్ (44-46 కేజీ) 3-2తో ఒలెక్సాండ్రా చెరెవాటా (ఉక్రెయిన్)పై గెలవగా, జన్నత్, సిమ్రన్జీత్ కౌర్, హర్సికా, అన్షిక తమ ప్రత్యర్థులపై తిరుగులేని విజయాలు సాధించి టైటిల్ ఫైనల్‌కు అర్హత సాధించారు. మెన్స్ అండర్-17లో దేవాన్ష్ (80 కేజీ) 4-1తో ఎనుగుయెన్ ట్రోంగ్ టియెన్ (వియత్నాం)ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించాడు.






## ఇంగ్లండ్ మహిళా టీమ్ కెప్టెన్‌గా సీవర్ బ్రంట్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కొత్త సారధిగా ఆల్ రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ ఎంపికైంది. ఇటీవల కాలం లో ఇంగ్లండ్ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోవడం తో నాయకత్వ మార్పు అనివార్యమైంది. తొమ్మిదేళ్లుగా హీథ ర్ నైట్ ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, గత ఏడాది టీ20 ప్రపంచ కప్‌లో ఆ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఇక ఆస్ట్రేలియాతో మూడు ఫార్మాట్లలో కలిపి 16 మ్యాచ్‌లు ఆడినా ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక పోయింది. దీంతో ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు హీథర్ నైట్ స్థానంలో మూడేళ్లుగా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీవర్ బ్రంట్‌కు పగ్గాలు అప్పగించింది. మూడు ఫార్మాట్లలోనూ బ్రంట్ ఇంగ్లండ్ మహిళల జట్టును నడిపించనుంది. కాగా 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన బ్రంట్ ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున మూడు ఫార్మాట్లలో కలిపి 259 మ్యాచ్‌లు ఆడింది. ఈ సంర్భంగా సీవర్ బ్రంట్ మాట్లాడుతూ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం గర్వంగా భావిస్తున్నట్లు సీవర్ పేర్కొంది. జట్టును విజయవంతంగా నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించింది. జట్టు మెరుగైన ప్రదర్శనతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

## బ్యాడ్మింటన్ టోర్నీలో నాకౌట్ అవకాశం కోల్పోయిన భారత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ మక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ దిగ్గజాలు వైఫల్యం చెందారు. చైనాలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత్ జట్టు వరుసగా రెండో పరాజయాన్ని చవిచూసి నాకౌట్ దశకు చేరుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు చుక్కెదురైంది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో 1-4తో ఓడిన భారత్ ప్లేయర్లు ఇండోనేషియా జట్టుతోనూ అదే వైఫల్యాలను కొనసాగించారు. దీంతో తాజాగా జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లోనూ 1-4తో ఓటమి పాలయ్యారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన డెన్మార్క్, ఇండోనేషియా జట్లు గ్రూప్ డి నుండి నాకౌట్ దశకు అర్హత పొందాయి. ఇండోనేషియాతో జరిగిన పోటీలో మిక్స్‌డ్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిలతనీ-షా క్రాస్టో ద్వయం 10-21, 21-18, 21-19తో రెహాన్‌గ్లోరియాతో జరిగిన హోరాహోరీ పోరులో గెలిచి భారత్‌కు 10 ఆధిక్యం ఇచ్చారు. కానీ తర్వాత జరిగిన 4 గేమ్‌లలో భారత షట్లర్లు ఒక్క మ్యాచ్ కూడా గెలుచుకోలేదు. అలాగే మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు 12-21, 13-21తో పుత్రి కుసుమ వర్ధిని చేతిలో ఓటమిపాలైంది.

కాగా పురుషుల సింగిల్స్‌లో మూడో మ్యాచ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 21-19, 14-21, 12-21తో జొనాథన్ క్రిస్టీ జోరుకు తలవంచాడు. మరోపక్క మహిళల డబుల్స్‌లో శ్రుతి-ప్రియామిశ్రా జంట 10-21, 9-21తో ల్యానీ నరటియా-సితి ఫాదియా జంట చేతిలో ఓటమి పాలైంది. ఐదో మ్యాచ్‌లో హరిహరన్-రూబన్ 20-22, 18-21తో షోహిబుల్-డానియల్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ రుబాన్ 20-22, 18-21తో ఫిక్రీమార్టిన్ ద్వయం జోరు ముందు నిలువలేకపోయింది.

# నేటి నుంచి మారుతున్న రూల్స్ ఇవే..

**ముంబై, ఏప్రిల్ 30:** మే 1 నుండి అనేక పెద్ద మార్పులు జరగ బోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. బ్యాంకు ఖాతా నుండి ఎటిఎం లావాదేవీలు, వంట గ్యాస్ ధర వరకు ప్రతిదీ దానితో ముడిపడి ఉంది. అందువల్ల ఈ కొత్త నియ మాల గురించి మీరు ముందుగానే తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా మీరు తరువాత ఎటువంటి సమస్యలను ఎదుర్కో వాల్సిన అవసరం లేదు. ఈ మార్పులు మీ లావాదేవీలు, సేవలను నేరుగా ప్రభా వితం చేస్తాయి. ఏటీఎం ఉపసం హరణ పరిమితి, బ్యాంక్ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలలో మార్పులు వంటివి. ఈ మార్పుల గురించి తెలుసుకుందాం. మే 1, 2025 నుండి ఏటీఎం నుండి డబ్బు విత్‌డ్రా చేయడంపై ఉచిత లావాదేవీలపై పరిమితి ముగుస్తుంది. ఇప్పుడు మీరు ఏటీఎం నుండి డబ్బు తీసుకునే ప్రతిసారీ రూ.19 చెల్లించాలి. గతంలో ఈ రుసుము రూ. 17 ఉండేది. దీనితో పాటు, మీరు బ్యాలెన్స్ చెక్ చేస్తే, దీనికి కూడా రూ.7 రుసుము చెల్లించాలి. అయితే గతంలో రుసుము రూ.6 ఉండేది. మే 1, 2025 నుండి రైల్వే టిక్కెట్ బుకింగ్ నియమాలలో కొన్ని మార్పులు ఉంటాయి. ప్రయాణికులు కొత్త వ్యవస్థ ప్రకారం సిద్ధంకావాలి. ఇక నుంచి వెయిటింగ్ టిక్కెట్లు జనరల్ కోచ్‌లలో మాత్రమే చెల్లుతాయి. మీరు స్లీపర్ కోచ్‌లో వెయిటింగ్ టికెట్‌తో ప్రయాణించలేరు.



దేశంలోని 11 రాష్ట్రాల్లో 'వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బి' పథకం మే 1, 2025 నుండి అమలు చేయబడుతుంది. దీని అర్థం ప్రతి రాష్ట్రంలో అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కలిసి ఒక పెద్ద బ్యాంకుగా ఏర్పడతాయి. దీనివల్ల బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయి. కస్టమర్లకు గతంలో కంటే ఎక్కువ సౌలభ్యం లభిస్తుంది. ఈ మార్పు ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో అమలు అవుతాయి. నెలా మొదటి తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరలను సమీక్షి స్తారు. ఈసారి కూడా మే 1న గ్యాస్ సిలిండర్ ధరను సమీక్షి స్తారు. మే 1 నుండి మీరు ఎఫ్‌డి, సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లలో కూడా మార్పులను చూడవచ్చు.

## ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ, భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరికి స్వల్పంగా నష్టపోయాయి. ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ట స్థాయికి చేరింది. అయితే ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. ఇన్వెస్టర్ల లాభాలు స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచి ఒక దశలో 79,879 కనిష్ట స్థాయికి పడిపోయింది. చివరికికాస్త తేరుకుని సెన్సెక్స్ 46.14 పాయింట్లు నష్టపోయి 80,242.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 47 పైసలు పెరిగి రూ.84.49గా




కొనసాగింది. మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ సూచి 2శాతం పెరగ్గా, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర నష్టపోయాయి.

## రోజూ 13,698 వాహనాల విక్రయం!

**ముంబై, ఏప్రిల్ 30:** వార్షిక ప్రాతిపదికన వృద్ధి 2-4 శాతానికి పరిమితమైనా, దేశీయ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో యేడాది రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ-స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2-4శాతానికి పరిమితం కావచ్చు. కానీ కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యువి) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్ లోనూ యువిల వాటా 68-70 శాతంగా ఉండనుంది అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీయ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది. కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్‌పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల వృద్ధి 3-3.5శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా మాత్రమే పరిగణించ వచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయి నప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీతీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి. కాబట్టి దేశీయ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది.




### అక్షయ తృతీయ రోజు భారీగా

## పెరిగిన పసిడి ధరలు

**ముంబై, ఏప్రిల్ 30:** అక్షయ తృతీయ వేళ బంగారం ధరలు భారీగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధరపై రూ.1,050 పెరిగి రూ.99,450కి చేరుకుంది. 99.9 స్వచ్ఛత కలిగిన మేలిమి బంగారం అంతకుముందు ధరపై రూ.1000 తగ్గి రూ.98,400కు పడిపోయింది. అయితే, అక్షయ తృతీయకు ఒక్క రోజు ముందు మళ్లీ పూర్వస్థితికి చేరుకుంది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారంపై ఏకంగా రూ.1,100 పెరిగింది. దీంతో 10 గ్రాముల ధర రూ.99 వేలకు చేరుకుంది. అంతకు ముందు ముగింపు సమయానికి ఈ ధర రూ.97,900గా ఉంది.

గతేడాది డిసెంబర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 78,950గా ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 20,500 (26 శాతం) పెరిగింది. మరోవైపు, వెండి ధర కూడా భారీగా పెరిగింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14